జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 287 విశాఖపట్నం | శనివారం 02 జులై 2022 | 8 పేజీలు | వెల : 5.00



# గుర్రుగుర్రుగా సీనియర్లు..!

## ఫ్యాన్ క్రింద నేతలకు చెమటలు..

విజయవాడ, జూలై 1, (ప్రజాపాలన ప్రతినిధి) : కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ తర్వాత వైసీపీ నేతల అసంతృప్త స్వరాలు పెరిగాయి. అంతకుముందు ఒకరో ఇద్దరూ ఆ విధంగా బయటపడినా.. పిలిచి మాట్లాడటమో.. వార్నింగ్ ఇవ్వడమో చేసేవారు పార్టీ పెద్దలు. ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల విషయంలో ఏ జరిగిందో పార్టీ వర్గాలు చూశాయి. కానీ.. కేబినెట్‌లో చోటు కోల్పోయిన నాయకులు.. మంత్రి పదవి ఆశించి భంగపడ్డ ఎమ్మెల్యేలు.. ఆధిపత్యపోరుతో నిత్యం వర్గపోరు రాజేస్తున్న ఎమ్మెల్యేలు.. ఎంపీలు ఏదో ఒక రూపంలో సడెన్‌గా భగ్గుమంటున్నారు. అసంతృప్త నాయకులు చేస్తున్న కామెంట్స్ లేదా వార్నింగ్‌ల చుట్టూనే రాజకీయ చర్చలు వేడెక్కుతున్నాయి. ఈ అసంతృప్త ఎపిసోడ్‌లో తాజాగా టాప్‌లో నిలిచారు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి. వైఎస్ ఫ్యామిలీకి బంధువు కూడా కావడంతో ఆయన చేసిన ఆరోపణలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తనని టార్గెట్ చేసిన వాళ్లు తీరు మార్చుకోకుంటే కచ్చితంగా వాళ్ల పేరు.. వారి ఏమి చేశారో బయట పెడతానని సొంత పార్టీ శిబిరంలోనే కలకలం రేపారు బాలినేని. వ్యక్తిగతంగా తనను టార్గెట్ చేసిన వారిలో టీడీపీ వాళ్లతోపాటు వైసీపీ నేతలు కూడా ఉన్నారని మాజీ మంత్రి చెప్పడంతో ఆయన సొంతపార్టీలో ఎవరిని గురిపెట్టారు అనేది ప్రశ్నగా మారింది. కేబినెట్‌లో చోటు కోల్పోతున్న సమయంలోనూ బాలినేని విషయంలో పెద్ద హైడ్రామా నడిచింది. కొద్దిరోజులు ఎవరికీ అందుబాటులో లేరు. ఫోన్ కూడా సిచాఫ్ చేశారు. చివరకు ఆయన్ని పట్టుకుని బుజ్జగించి.. సీఎం జగన్‌తో భేటీ అయ్యేలా చూశారు. ఆ తర్వాత పార్టీ పదవి కట్టబెట్టినా.. బాలినేని ఏదో కోల్పోయినట్టు ఫీలవుతున్నారట. దానికితోడు పార్టీ నేతలే తనపై కుట్ర చేస్తున్నారని ఒక్కసారిగా బరస్ట్ అయిపోయారు. పాత అంశాలను తవ్విపోశారు. బాలినేని ఇలా అన్నారో లేదో.. వెంటనే కోరస్ ఇచ్చారు వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. తన విషయంలోనూ ఇలాగే జరిగిందని.. కొందరు వైసీపీ నేతల తీరుతో తానూ ఇబ్బంది పడ్డానని ఆయన చెప్పుకొచ్చారు. దాంతో గంటల వ్యవధిలో ఇలా ఇద్దరు అధికార పార్టీ నాయకులు మీడియాకు ఎక్కడం చర్చగా మారింది. ఎమ్మెల్యే కోటంరెడ్డిపై కొన్నాళ్లుగా పార్టీలోనే భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ మధ్య పాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులతో ముచ్చటించారు. అప్పుడే పార్టీ పెద్దలు తలంటినట్టు ప్రచారం జరిగింది. మధ్యలో నెల్లూరు జిల్లాలోని కొందరు నాయకులతో పడక చర్చల్లో నలిగారు కోటంరెడ్డి. ఇప్పుడు బాలినేనికి మద్దతుగా నిలుస్తూ.. తనదైన శైలిలో కొన్ని కామెంట్స్ పాస్ చేసేశారు. వాటిని కోటంరెడ్డి తేలికగా భావించినా.. పార్టీ వాటిని లైట్‌గా తీసుకునే అవకాశం లేదన్నది అధికారపార్టీ నేతల వాదన. ఆ మధ్య శ్రీకాకుళంలోనూ ఇలాంటి పంచాయితీనే చర్చల్లో నలిగింది. మంత్రిగా ఉన్న తమ్ముడు ధర్మాన ప్రసాదరావు పేరును ప్రస్తావించకపోయినా.. పరోక్షంగా ఆయనపై **(మిగతా 2లో..)**

# గుట్కా తయారీకి కేరాఫ్ కృష్ణా, గుంటూరు..

## రోజుకు రూ.15 కోట్ల వ్యాపారం



ఎన్‌టీఆర్ జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: నిషేధిత గుట్కా రాకెట్‌కు రాజధాని జిల్లాలైన కృష్ణా, గుంటూరు అడ్డాగా మారాయి. తయారీ నుంచి మార్కెటింగ్ వరకు అంతా పక్కాగా సాగిపోతోంది. నెలకు రూ. 15 కోట్ల మేర వ్యాపారం యథేచ్ఛగా జరుగుతున్నా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవడంలేదు. ఎందుకంటే గుట్కా రాకెట్‌కు సూత్రదారులు అధికార పార్టీ అనుచరులే కాబట్టి అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

**నెలకు రూ.15 కోట్ల అక్రమ వ్యాపారం..**

ఏదో గుట్కా వ్యాపారమని తేలిగ్గా తీసేయకండి. ఎందుకంటే రాజధాని గ్రామాల కేంద్రంగా నెలకు రూ.15 కోట్ల వ్యాపారం సాగుతోంది. ఒక్కోప్యాకెట్ రూ.10 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. ఒక అంచనా ప్రకారం కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనే రోజుకు రూ.10 లక్షల వ్యాపారం నడుస్తోంది. ఇక్కడ నుంచి ఇతర జిల్లాలకు రోజుకు రూ.40 లక్షల వరకు గుట్కాప్యాకెట్లను అక్రమంగా రవాణా చేస్తున్నారు. అంటే రోజుకు రూ.50 లక్షల టర్నోవర్. ఆ లెక్కన నెలకు రూ.15 కోట్ల వరకు గుట్కా అక్రమ వ్యాపారం అడ్డూఅదుపు లేకుండా సాగిపోతోంది.

**అధికార యంత్రాంగం ఉదాసీనత..**

రాజధాని కేద్రంగా వ్యవస్థీకృతమైన గుట్కా రాకెట్‌పై అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. అప్పుడప్పుడు అక్రమంగా నిల్వచేసిన గుట్కా చిరువ్యాపారులపై దాడులు నిర్వహిస్తున్నారు. **(మిగతా 2లో..)**

## అధికారంలోకి వచ్చేది టీడీపీయే: చంద్రబాబు



అమరావతి, ప్రజపాలన ప్రతినిధి: రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది టీడీపీ పార్టీనేనని, టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సీబీసీఐడీ సుప్రీంకోర్టును కూడా లెక్క చేయకుండా వ్యవహరిస్తోందన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని 600మందిపై కేసులు పెట్టారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే హింసిస్తున్నారన్నారు. కొందరు అధికారుల ద్వారా తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. అక్రమంగా కేసులు బనాయించి అరెస్ట్ చేస్తున్నారన్నారు. తప్పుడు అధికారులను వదిలిపెట్టనన్నారు. అధికారంలోకి రాబోయేది టీడీపీ అని గుర్తుంచుకోవాలన్నారు.

## వెంకయ్యనాయుడికి మోదీ జన్మదిన శుభాకాంక్షలు



హైదరాబాద్ : భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వెంకయ్యనాయుడు దశాబ్దాలుగా దేశానికి విశేష సేవలందించారని మోదీ ప్రశంసించారు. ఆయనకు వ్యవసాయం, గ్రామీణాబివృద్ధిపై మక్కువ ఎక్కువ అని పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కిందని, నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆత్మీయులు వెంకయ్యనాయుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు టీడీపీ అధినేత చంద్రబాబు .తెలుగు పలుకు, సంస్కృతీ సంప్రదాయాలకు నిలువెత్తు రూపం వెంకయ్యనాయుడని అన్నారు. ఏ పదవైనా ప్రజాసేవ, ప్రజాస్వామ్య విలువలు మరువలేదని వెల్లడించారు.

## మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారుల బదిలీలు..

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: పురపాలకశాఖ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న చీఫ్, ఎగ్జిక్యూటివ్, సూపరింటెండింగ్ ఇంజనీర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ టిడ్కో, ఏపీయూఎఫ్ఐడీ, సీఆర్‌డీఏ, జీవీఎంసీ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) పరిధిలో 37 మంది ఇంజనీరింగ్ అధికారులకు స్థానచలనం కలిగింది. సీఆర్‌డీఏ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎం జక్రయ్యను ఏఐఐబీ టెక్నికల్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఆ స్థానంలో ప్రస్తుతం పనిచేస్తున్న కే రాజేంద్రప్రసాద్ ఏడీసీఎల్ సీఈగా బదిలీ అయ్యారు. ఏడీసీఎల్ ఎస్ఈగా పనిచేస్తున్న కే రామ్మోహన్‌రావును విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌కు అక్కడ పనిచేస్తున్న పీవీకే భాస్కరరావును గుంటూరు కార్పొరేషన్ ఎస్ఈగా నియమితులయ్యారు. బదిలీ అయిన వారు తక్షణమే తమకు కేటాయించిన పోస్టింగ్‌లలో విధులకు హాజరు కావాలని పురపాలకశాఖ ఆదేశించింది.

## ఏపీ ప్రభుత్వానికి చుక్కెదురు ..

### ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయానికి 'స్టే'



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఆన్‌లైన్ ద్వారా సినిమా టికెట్ల విక్రయంపై హైకోర్టు స్టే విధించింది. జీవో నెంబర్ 69ని నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తుది విచారణ ఈనెల 27కి వాయిదా వేసింది. వైసీపీ ప్రభుత్వం ఆన్‌లైన్లో సినిమా టికెట్ల విక్రయానికి అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 69 ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో బుక్ మై షో, మల్టీప్లెక్సులు విజయవాడ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ పిటిషన్లు దాఖలు చేసింది. రెండు రోజులపాటు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం ఈ ఇవాళ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. టికెట్ విక్రయం ద్వారా సర్వీసు ఛార్జీ కింద వచ్చే రూ.2లో ప్రభుత్వానికి రూ.1.97వెళుతుందని, తమకు కేవలం మూడు పైసలు మాత్రమే వస్తుందని పిటిషనర్ల తరపు లాయర్లు వాదనలు వినిపించారు.

# నేడు ముంబైకి రెబల్ ఎమ్మెల్యేలు..

### 170కిపైగా అసెంబ్లీలో మెజార్టీ : ఏక్‌నాథ్ షిండే



ముంబై, ప్రజాపాలన ప్రతినిధి: గోవా హోటల్‌లో ఉన్న శివసేన రెబల్ ఎమ్మెల్యేలు శనివారం ముంబైకి తిరిగి వస్తారని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే తెలిపారు. బలనిరూపణ చేసుకోవాలని గవర్నర్ చెప్పడంతో జూలై 3,4 తేదీల్లో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయని చెప్పారు. అసెంబ్లీలో తమకు 170 మందికిపైగా ఎమ్మెల్యేల మద్దతు ఉందని, ఇది ఇంకా పెరుగవచ్చని అన్నారు. బలపరీక్షలో గెలిచే మెజార్టీ తమ ప్రభుత్వానికి ఉందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, 288 మంది శాసన సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీలో బీజేపీకి అత్యధికంగా 106 మంది ఎమ్మెల్యేలున్నారు. శివసేనకు 55 మంది ఎమ్మెల్యేలుండగా అందులో ఏక్‌నాథ్ షిండేతో సహా 39 మంది తిరుగుబాటు చేశారు. 11 మంది స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతుతో కలిపి 50 మంది ఎమ్మెల్యేలు తన వెంట ఉన్నట్లు షిండే ప్రకటించారు. ఈ లెక్కన 150–165 మధ్య ఎన్డీయే బలం ఉండనుంది. మరోవైపు పడిపోయిన మహాకూటమి అఘాడీ (ఎంవీఏ) ప్రభుత్వంలో శివసేనతో కలిసి భాగంగా ఉన్న ఎన్సీపీకి 53 మంది, కాంగ్రెస్‌కు 44 మంది శివసేనకు 17 మంది, ఇద్దరు ఎస్పీ ఎమ్మెల్యేలు, ఒక పీడబ్ల్యూపీఐ, ఒక ఇండిపెండెంట్‌తో కలిపి 118 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇద్దరు ఏఐఎంఐఎం, ఒక సీపీఎం, ఒక ఎన్‌డబ్ల్యూపీ ఎమ్మెల్యే కలిపి నలుగురు ఇతర ఎమ్మెల్యేలు ఎటువైపు మొగ్గుతారన్నది స్పష్టం కాలేదు. అయితే 39 మంది శివసేన రెబల్ ఎమ్మెల్యేలు, 11 మంది స్వతంత్ర ఎమ్మెల్యేల్లో ఎంత మంది షిండే–బీజేపీ ప్రభుత్వానికి మద్దతుగా **(మిగతా 2లో..)**




జై భీమ్

పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.

గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.

ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.

మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పరిష్కారాలు లభిస్తున్నాయి. కుల ధ్రువీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ల కోసం ఏవిధంగా దరఖాస్తు చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్న పలువురు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తమ సమస్యలను ఎమ్మెల్యే మల్లాది విష్ణు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన తక్షణమే రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడటం జరిగింది. ఎమ్మెల్యే చొరవతో జోయల్, ఉషా, సుభాకర్ అను వారికి కుల ధ్రువీకరణ పత్రాలు., షేక్ శివమ్మ అనే మహిళకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్., కోలాటపు జయలక్ష్మి అనే మహిళకు ఇంటి స్థల పట్టా మంజూరు అయ్యాయి. వీటిని ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో దరఖాస్తుదారులకు శుక్రవారం ఎమ్మెల్యే అందజేశారు. సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన వెనువెంటనే పరిష్కారం చూపడంపై దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్సాహంగా... ఉల్లాసంగా... మారథాన్" నేషనల్ డాక్టర్స్ డే-2022లి




జంగారెడ్డిగూడెం,ప్రజాపాలన ప్రతినిధి :- ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జంగారెడ్డిగూడెం మరియు చిరంజీవి హాస్పటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన మారథాన్ నేషనల్ డాక్టర్స్ డే-2022 ఉత్సాహంగా సాగింది. వైద్యులు, యువత, రోటరీ క్లబ్ ఆఫ్ జంగారెడ్డిగూడెం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై చిరంజీవి హాస్పటల్ నుంచి మసీదు సెంటర్ వరకు నిర్వహించిన మారథాన్‌ను జంగారెడ్డి గూడెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి గౌరవ అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో వైద్యులే పేషంట్లను కాపాడే ప్రాణదాతలని పేర్కొన్నారు. అమారథాన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ యాక్టర్, సింగర్, స్టార్స్ ఆఫ్ బెంగాల్ కుమారి అంకితా బ్రహ్మ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ముందుండే రోటరీ క్లబ్ ఆఫ్ జంగారెడ్డిగూడెం వారు చిరంజీవి హాస్పటల్ వారి కలియికలో నిర్వహించిన మారథాన్ వాక్‌కు ముఖ్య అతిథిగా రావడం తన జీవితంలో మరువలేనని పేర్కొన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ జంగారెడ్డిగూడెం అధ్యక్ష, కార్యదర్శులు దాకారపు కృష్ణ, ఉడా రాంగోపాల్ మాట్లాడుతూ ప్రపంచ వైద్యుల దినోత్సవం రోజు ఈ మారథాన్ కార్యక్రమాన్ని ప్రజల్లో ఆరోగ్య చైతన్యం నింపేందుకు నిర్వహించామన్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జంగారెడ్డిగూడెం ఆధ్వర్యంలో డాక్టర్ వంశీకృష్ణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సినీనటీ అంకితా బ్రహ్మ, జంగారెడ్డిగూడెం పట్టణ వైద్యులు, చిరంజీవి హాస్పటల్స్ వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లి

## ప్రజలపై పెనుబారంగా మారిన ఆర్టీసీ చార్జీలు తగ్గించాలంటూ మాజీ జడ్పిటిసి పాలూరి బోసుబాబు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి జూలై 1: రోజురోజుకు పెరుగుతున్న ఆర్టీసీ బస్ చార్జీలు సామాన్య ప్రజలపై విపరీతమైన భారం మోపుతున్న రాష్ట్రప్రభుత్వం.దఫ దఫాలుగా ఇప్పటికే విపరీతమైన బస్ చార్జీలు పెంచి, డీజిల్ రేటు పెరిగిందని చూపించి ఇంత దారుణంగా పెంచటం చాలా దురదృష్టకరం. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రెండు సార్లు రేట్లు తగ్గించి ఇంకా ఏమైనా తగ్గించాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని సూచించడం జరిగింది, అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో విపరీతమైన బస్సు ఛార్జీలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి రేట్లు తగ్గించకపోతే తెలుగుదేశం పార్టీ విపరీతమైన ఆందోళన చేస్తుందని మీడియా ద్వారా మాజీ జడ్పిటిసి పాలూరి బోసుబాబు తెలియజేశారు.

## ప్రజావాణి అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా జనసేన పార్టీ తరపున నక్క రమణారావు గుంటూరు జిల్లా లీగల్ సేల్ ప్రధాన కార్యదర్శి పిలుపు

వినుకొండ జులై 01 (ప్రజాపాలన ప్రతినిధి)జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రజలకు దగ్గరయ్యే విధంగా వినూత్నంగా ప్రజావాణి అనే కార్యక్రమాన్ని జులై నెలలో ప్రతి ఆదివారం చేపట్టడం జరుగుతుంది .సామాన్య ప్రజలకు ,వివిధ సంఘాలకు ,వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న వారికి, వారు ఎదుర్కొంటున్న సమస్యల పైన జనసేన పార్టీ అండగా ఉంటుందని ఒక భరోసా కల్పించాలని ,ఈ చక్కటి కార్యక్రమాన్ని మంచి ఆలోచనలతో ప్రారంభించబోతున్నాం. జులై 3 ,10 తారీకులలో మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియం ,బందర్ రోడ్ ,విజయవాడలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు వచ్చిన ప్రతి అర్జీని పవన్ కళ్యాణ్ స్వీకరించి వెంటనే వారికి రిసిప్ట్ ఇచ్చి సాయంత్రం కల్లా ఆ అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి అవి పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుంది

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్స్ అనుబంధ సంఘాల అధ్యక్షుల నియామక పత్రాలు అందజేత...













బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి ): బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) తన అనుబంధ సంఘాలకు అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాపట్ల లో గురువారం జరిగిన సమావేశానికి డా,కాగిత. వరప్రసాదరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా పార్స్ నేషనల్ కన్వీనర్ డా, కటికల.శివభాగ్యరావు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్స్ అధ్యక్షులు నమ్మి. అప్పారావు, బాపట్ల జిల్లా పార్స్ అధ్యక్షులు నూకతోటి. బాబురావు,శ్రీమతి అమ్మిరిశెట్టి. రమాదేవి మరియు పార్స్ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ప్రెసిడెంట్ (పార్స్ శాఖ ) కు అధ్యక్షులు గా కాగిత సుందరదాసుకు, ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ టీచర్స్ మూడవ జోన్ ప్రెసిడెంట్ (పార్స్ శాఖ ) కు బురదగుంట రత్నరాజు,ఆంధ్రప్రదేశ్ టీచర్స్ వైస్ ప్రెసిడెంట్ దాసరి.శామ్యూల్ విల్సన్ కు నియామక.పత్రాలను డా,కటికల. శివభాగ్యరావు చేతులమీదుగా అందచేశారు.ఈ కార్యక్రమం లో పలువురు పార్స్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల మెడకు ఉరితాళ్ళుగా మారబోతున్న 4 లేబర్ కోడ్‌లు..




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను 4 లేబర్ కోడ్ లు తయారు చేసిన చట్టాలు కార్మికుల మెడకు ఉరితాళ్ళుగా మారబోతున్నాయని ఎం. రామకృష్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి అమల్లోకి తీసుకొచ్చినా 4 లేబర్ కోడ్ రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ధర్నా చౌక్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు కార్యదర్శి ఎం. రామకృష్ణ మాట్లాడుతూ 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించింది. వీటిని జూలై 1 నుంచి అమలులోకి వస్తున్నాయి . కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు కట్టుబానిసలుగా చేసే ఈ నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. అయినా మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రభుత్వమే అనేది మరొకసారి రుజువైందన్నారు. కారణంగా ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచడం పని భద్రత సౌకర్యాలు కార్మికులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ చట్టాల కారణంగా అధికారులు కూడా యాజమాన్యాలు చెప్పింది చేయటం తప్ప చర్యలు తీసుకునే విధంగా లేదని అన్నారు. దేశంలో ఆర్థిక సంక్షోభం పెరిగిపోయిందని అప్పులు కుప్పగా మారిందని 2014లో 56 లక్షల కోట్ల రూపాయలు భారతదేశం అప్పు వుంటే నేడు 136 లక్షల కోట్లకు చేరిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ద్రవ్యోల్బణం పరాకాష్టకు చేరి, పెట్రోల్ , డీజిల్ గ్యాస్ మరియు అన్ని రకాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ 64 రూపాయల నుంచి 78 రూపాయలకు పెరిగింది దీని ద్వారా విదేశీ మారక విలువలు క్రమంగా తగ్గిపోతున్నాయి నిరుద్యోగం పరాకాష్టకు చేరింది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానం మరిచిపోయి ఉన్న ఉద్యోగాలను రద్దు చేయడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం తమ లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు రవీంద్ర, రమణ ,కనకారావు, శ్రీను, భాస్కర్, రామచంద్రరావు, సురేష్, పిడిఎస్ యు సిటీ కార్యదర్శి సాహిత్, వైష్ణవ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్



మచిలీపట్నం టౌన్ జూలై : 01 ప్రజాపాలన :అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవం సందర్భంగా శుక్రవారం టౌన్ హాల్ నందు నిర్వహించిన బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ప్రారంభ సన్నాహంలో, మరియు ముగింపుత్సవంలో పాల్గొన్న డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో పాల్గొన్న గుడివాడ కప్పలదొడ్డి టౌన్ హాల్ టీమ్స్ లను సమీకరించి విజయవంతం చేసినందుకు ఆర్గనైజేషన్ చేసిన కృషిని అభినందించారు. మొత్తం ఐదు టీములు పాల్గొన్న లీగ్ మ్యాచ్ నందు మచిలీపట్నం టౌన్ హాల్ టీం వన్ విజేతలుగా నిలవగా, గుడివాడ ఆర్డిఓ ఆఫీస్ టీం రన్నర్సుగా, టౌన్ హాల్ బి టీం మూడో స్థానం, కప్పలదొడ్డి టీం నాలుగో స్థానంలో నిలిచాయి. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ జాయింట్ సెక్రెటరీ నరసయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ మురళి కృష్ణ, జిల్లా ట్రైబల్ ఆఫీసర్ ఫణి కుమార్, కృష్ణాజిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, క్రీడా భిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో గర్భిణీ బాలింతలకు మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి జూలై 1: గోకవరం సంజీవయ్య నగర్ అంగన్వాడి సెంటర్ లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ, సూపర్వైజర్ ఆదేశానుసారం స్థానిక ఎంపీటీసీ తోలేటి రమ్యశ్రీ, పంచాయతీ వార్డు మెంబర్ బొడ్డపాటి యశోద ఆధ్వర్యంలో గర్భిణీ బాలింతలకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశు మరణాల రేటు తగ్గించడానికి, గర్భిణీ, బాలింతలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం అందించడం, గర్భిణీ బాలింతలకు రక్తహీన తొలగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. అంగన్వాడీ టీచర్ గుమ్మడి బేబీ మాట్లాడుతూ టి హెచ్ ఆర్ పిల్లలకు కూడా ఉడికించిన గుడ్డు, కాచిన పాలు అంగన్వాడి కేంద్రంలో ప్రతిరోజు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ తల్లులు, టి హెచ్ ఆర్ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## పేదల నడ్డి విరుస్తున్న సర్కారు

**మట్టుపల్లి సుబ్బారాయుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథావలె)**

కరోన కారణంగా పనులు లేక ఆర్థికంగా చితికిపోయిన పేద మధ్యతరగతి కుటుంబలపై డీజల్ సేవ్ పేరుతో మరోసారి ఆర్ టి సి చార్జీలు పెంచడం పేదవాడి నడ్డి విరగగొట్టటమే అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట ప్రధాన కార్యదర్శి మట్టుపల్లి సుబ్బారాయుడు అన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో నేను ఉన్నాను. నేను విన్నాను నేను చూసాను అని చెప్పిన ముఖ్యమంత్రి కి కరోన నుండి పనులు లేక ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరుద్యోగులు పడుతున్న అవస్థలు కనిపించటం లేదు విద్యే ప్రధాన లక్ష్యం అని అమ్మవడి. విద్యాదీవన గోరు ముద్దాల పథకాలు తెచ్చిన ప్రభుత్వానికి విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచటం దారుణమన్నారు. ఆర్ టి సి ఛార్జిలు పెంచి రెండు నెలలు కాకముందే మరోసారి ఆర్ టి సి చార్జీలు పెంచడం సామాన్యుడిపై పెనుభారం మోపడమేనన్నారు పెంచిన చార్జీలను తగ్గింది బ్యాక్ లాగ్ పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేయాలని పెంచిన ఆర్. టి. సి చార్జీలను పున: పరిశీలించలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## గుర్రుగుర్రుగా సీనియర్లు..!

(మొదటి పేజీ తరువాయి)

నిప్పులు చెరిగారు మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్. హద్దు మీరితే సీఎం జగన్‌కు కంప్లయింట్ చేస్తానని అన్న వార్నింగ్ ఇచ్చేశారు. చిన్నా చితకా నేతలపై పార్టీ అధినేతకు ఫిర్యాదు చేయాల్సిన పనిలేదని కృష్ణదాస్ అనడంతో.. ఆయన గురిపెట్టింది తమ్ముడు ప్రసాదరావుపైనే అనేది అందరికీ అర్థమైపోయింది.వీరే కాదు.. మంత్రి పదవి కోల్పోయిన?అనిల్ కుమార్ యాదవ్.. మంత్రి పదవి ఆశించి భంగపడ్డ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సైతం అధికారపార్టీకి ఒక పట్టాన మింగుడు పడటం లేదు. మంత్రి కాకాణిపై ఇప్పటికీ కాలుదువ్వుతున్నారు అనిల్. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టలేదు నల్లపురెడ్డి. అనిల్ నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి. ఈ విషయంలో జీరో ఫెర్ఫార్మెన్స్ ఉన్న నేతలుగా వీరిని సీఎం జగన్ నేరుగా ప్రస్తావించి.. పద్ధతి మార్చుకోవాలని చెప్పినా .. వారిద్దరికీ చీమ కుట్టినట్టు అయినా లేదన్నది వైసీపీ వర్గాల మాట.ఆ మధ్య కృష్ణాజిల్లాలో మాజీ మంత్రి పేర్నినాని.. ఎంపీ బాలశౌరిల మధ్య వీధిపోరాటం రచ్చ రచ్చ అయింది. సొంత పార్టీ ఎంపీ వస్తుంటే పేర్ని నాని వర్గం అడ్డుకోవడం దుమారమే రేపింది. రెండు వర్గాల మధ్య తీవ్రస్థాయిలో విమర్శలు.. ఆరోపణలు నడిచాయి. స్వపక్షంలోనే విపక్షంగా మారి తిట్టేసుకున్నారు నేతలు. ఇలా అనేక జిల్లాలో అసంతృప్తితో ఉన్న వైసీపీ సీనియర్లు.. జూనియర్ నాయకులు అసంతృప్తితో రగిలిపోతూ రచ్చకెక్కుతున్నారు. తమ ఆవేదనను వ్యక్తం చేయడానికి అంతా ఒకే మార్గాన్ని ఎంచుకోవడం చర్చకు దారితీస్తోంది. మరి.. ఈ అసంతృప్తులు ఇంకా శ్రుతి మించకుండా పార్టీ పెద్దలు ఏం చేస్తారో చూడాలి.

## నేడు ముంబైకి రెబల్ ఎమ్మెల్యేలు..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారో అన్నది ఈ నెల 4న జరిగే బలపరీక్షలో తేలనుంది. షిండే బలపరీక్షలో నెగ్గాలంటే మ్యాజిక్ ఫిగర్ 144 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాగా, మహారాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నార్వేకర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

## గుట్కా తయారీకి కేరాఫ్ కృష్ణా, గుంటూరు..

(మొదటి పేజీ తరువాయి)

అయితే సిండికేట్‌ల మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. రాజధాని గ్రామాల్లోనే గుట్కా యూనిట్లు ఉన్నాయని తెలిసినప్పటికీ దాడులు చేయడానికి వెనకాడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విజయవాడ వన్‌టన్‌లో గుట్కా వ్యాపారం చేస్తున్న ఒక వ్యక్తికి అధికార పార్టీ అండదండలు ఉన్న కారణంగానే అధికారులు సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే వినికిడి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుట్కా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆహారాన్ని వడ్డించిన మున్సిపల్ చైర్మన్ దస్తగిరి సతీమణి షకీలా



వినుకొండ జులై 01 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ పట్టణం లోని షాది ఖానా నందు గర్భిణీలకు బాలింతలకు నేటి నుంచి నాణ్యమైన వేడి వేడి భోజనం అంగనవాడి కేంద్రంలో అదనపు ఆహారంగా వండి వడ్డించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దస్తగిరి సతీమణి 30 వ వార్డు కౌన్సిలర్. షకీలా, మరియు 20వ వార్డు కౌన్సిలర్ నంది నరసింహారావు, పాల్గొని బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కరోనా తగ్గుముఖం కారణంగా ఇంటి వద్దకు వెళ్లి అందించిన ఆహార పదార్థాలను నేటి నుండి అంగన్వాడి కేంద్రాల వద్ద ప్రీ స్కూల్ పిల్లలతో పాటుగా గర్భిణీ బాలింతలకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయానికి కట్టుబడి నియోజకవర్గంలోని 233 కేంద్రాలలో సుమారు 2200 మంది గర్భిణీ బాలింతలకు రోజుకొక మెనూ ప్రకారం అదనపు ఆహారాన్ని పెట్టాల్సి ఉంది భోజనంతోపాటుగా పాలు ఉడికించిన గుడ్డు టాబ్లెట్స్ ఇవ్వటం జరుగుతుంది అని వారన్నారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. అనురాధ, ఏ సెక్టార్ సూపర్వైజర్ డి. మరియా కుమారి, మరియు అంగనవాడి టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## సచివాలయాల సిబ్బంది ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) : సచివాలయ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయంకు ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని కొత్తపేట ఎమ్మెల్యే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం గోపాలపురం చిర్ల క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెప్పడానికి కొత్తపేట నియోజకవర్గానికి చెందిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు సచివాలయ వ్యవస్థని చులకన చేసి మాట్లాడిన సందర్భాలను చూసామని అయితే జగనన్న ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్ష మందికి పైగా ఉన్న సచివాలయ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ఒక్క సంతకంతో చెయ్యడం జరిగిందన్నారు. కొత్తపేట %వీరా% గారు పాల్గొన్నారు

## ఆర్టీసీ చార్జీల పెంపుతో ప్రజలపై మరింత భారం



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి):ఆర్టీసీ చార్జీల పెంపుతో ప్రజలపై మరింత భారం మోపడం ప్రభుత్వానికి తగదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు అన్నారు. డీజిల్ సెస్ పేరుతో ఏపీఎస్ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుదలను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై పదేపదే పన్నుల బారాలను, చార్జీల గుదిబండను మోపుతోందని, ఇటీవల డీజిల్ ధరల పెంపును సాకుగా చూపి దాదాపు రూ.720 కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు మరోసారి డీజిల్ సెస్ పేరుతో ఆర్టీసీ బస్సు చార్జీలను మరో దఫా పెంచడం అన్యాయమని అన్నారు. పల్లె వెలుగు బస్సుల్లో 30-60 కిలోమీటర్లకు రూ.5లు, ఎక్స్ ప్రెస్, మెట్రో బస్సులలో 66-80 కిలోమీటర్లకు మరో రూ.10లు, సూపర్ లగ్జరీ బస్సుల్లో ఒక్కో టికెట్ కు రూ.10లు చొప్పున ధరలు పెంచారని, బస్సు పాస్ ధరలను కూడా పెంచిందన్నారు. రెండు సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపటం దుర్మార్గం అని, తక్షణమే పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను విరమించుకోవాలని బండారు డిమాండ్ చేశారు.

## చలో జగ్గంపేట రైతు పోరు సభను విజయవంతం చేయండి ...

### రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి): కాకినాడ జిల్లా జగ్గంపేట లో జరుగు రైతు పోరు సభను విజయవంతం చేయాలని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ కోరారు. శుక్రవారం రావులపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో ఇబ్బందులు గురిచేస్తుందని వివరించారు ఎక్కడా లేనివిధంగా కోనసీమలో ధాన్యం బకాయిలు చెల్లించకపోవడంతో క్రాఫ్ హాలిడే రైతులు ప్రకటించారని గుర్తు చేశారు, భూమి ముందస్తు శిస్తు ఆరు శాతం రైతులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తాననడం రైతులకు సరైన రాయితీలు ఇవ్వకుండా ఎరువు బస్తాలను పురుగుల మందులు రేట్లు బాగా పెంచడంపై ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు గతంలో ఆక్వా రైతులకు ఎన్నో రాయితీలు ఇచ్చి ఆక్వారంగాన్ని ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు అయితే ప్రస్తుతం ఆక్వా రంగం కూడా క్రాఫ్ హాలిడే ప్రకటించడం చాలా బాధాకరమని తెలిపారు అలాగే రైతుల నుండి భూమి చుట్టూ వసూలు నుండి అనేక రకాలుగా పన్నులు విధించడం రైతు లను ఇబ్బంది గురిచేస్తుందని ఆయన తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంలో రైతుకు భరోసా లేదు



కొత్తపేట (ప్రజా పాలన ప్రతినిధి) :గడిచిన మూడేళ్ళుగా ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాలు కారణంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకు పోయింది.కౌలు రైతు రుణాలు లేవు. సున్నా వడ్డీ కానరాదు. సాగు నీటి వనరులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. మురుగు నీటి నిర్వహణ సవ్యంగా లేదు. కాలువలులో తూడు, గుర్రపు డెక్క తొలగింపు ప్రకటనలుకే పరిమితమైంది.సకాలంలో విత్తనాలు, ఎరువులు రైతులకు అందవు. నాణ్యమైన మందులు లేవు. భూసార పరీక్షలు,సూక్ష్మ పోషకాలు కానరావు. పంటలు భీమాలో అక్రమాలు. సక్రమంగా పరిహారం అందదు. ధాన్యం కొనుగోలు డబ్బులు సకాలంలో రైతులకు అందించరు. నష్టాలు సుడిగుండంలో రైతులు చిక్కుకు పోతుంటే మోటారుకు మీటర్లు బిగించడానికి ఈ ప్రభుత్వం సిద్ధమవుతోంది. రైతు మెడకు ఉరితాడు బిగించ బోతోంది. అందుకే ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ రేపు శనివారం (02-07-2022) జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ రైతు పోరు సభ నిర్వహిస్తోంది.రైతు పోరును విజయవంతం చేద్దాం. కొత్తపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలి వెళదామన్నారు.బండారు సత్యానందరావు.ఆయన ఇంటివద్ద జరిగిన ఈకార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, చోడపనీడి భాస్కరరావు, రాంజనేయులు, కుడుపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు, హైకోర్టు ఆధ్వర్యంలోపోలీసులపై ఫిర్యాదుల కోసం.. ఆ కార్యాలయాలను ఏర్పాటు చేయండి

చిలకలూరిపేట: 1-జులై( ప్రజా పాలన ప్రతినిధి):పోలీసులపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం రాష్ట్రంలో పోలీసు కంప్లైంట్ అథార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ప్రకాశ్ సింగ్ కేసులో సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీసు కంప్లైంట్ అథార్టీలను ఏర్పాటు చేయాలని ఆదేశించిందన్నారు.పోలీసులపై వచ్చే ఫిర్యాదులను అందుకుని వాటిని పరిష్కరించే నిమిత్తం రాష్ట్రంలో జిల్లా పోలీసు కంప్లైంట్ అథార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. విశాఖపట్నానికి చెందిన న్యాయవాది ఎం.మనోజ్?కుమార్ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ప్రకాశ్ సింగ్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం అన్ని రాష్ట్రాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీసు కంప్లైంట్ అథార్టీలను ఏర్పాటు చేయాలని ఆదేశించిందన్నారు. పోలీసు శాఖలో సంస్కరణల కోసం, పోలీసులపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటి పరిష్కారం కోసం ఈ ఆదేశాలిచ్చిందన్నారు. లాకప్ మరణం, అత్యాచారం, చిత్ర హింసలకు గురిచేయడం తదితర తీవ్రమైన విషయాల్లో ఎస్పీ, ఆపై స్థాయి హోదా కలిగిన అధికారిపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయి ఆథార్టీని ఏర్పాటు చేయాలని సుప్రీం తెలిపిందన్నారు. డీఎస్పీ నుంచి కింది స్థాయి పోలీసులపై వచ్చే ఫిర్యాదులను జిల్లా పోలీసు అథార్టీ పరిష్కరిస్తుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో వివిధ రాష్ట్రాల్లో పోలీసు కంప్లైంట్ ఆథార్టీలను ఏర్పాటు చేశాయన్నారు. ఏపీలోనూ ఏర్పాటుకు గతేడాది జులై 8న జీవో జారీచేశారన్నారు. రాష్ట్రంలోని నాలుగు జోన్లకు ఛైర్మన్లు, సభ్యులను నియమించినప్పటికీ కార్యకలాపాల నిర్వహణ కోసం కార్యాలయాలను ఏర్పాటు చేయలేదన్నారు. ఈ అంశాల్ని పరిగణనలోకి తీసుకొని జిల్లా పోలీసు కంప్లైంట్ ఆథార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డీజీపీని వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన



చిలకలూరిపేట: 1-జులై(ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మాజీ మంత్రివర్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు, మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు సూచనల మేరకు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ, ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో, నరసరావుపేటలో గల కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగనున్న నిరసన కార్యక్రమనికి, చిలకలూరిపేట నియోజకవర్గ %ాజ% సెల్ అధ్యక్షులు కొండా వీరయ్య ఆధ్వర్యంలో %ాజ% సెల్ నాయకులు ప్రధాన డిమాండ్లు కోరుతూ, 1."ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మళ్లింపు, దుర్వినియోగం", 2."మాల, మాదిగ" కార్పొరేషన్లకు నిధులు కేటాయించకపోవడం 3. దళితులపై దాడులు, దళిత మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను ఖండిస్తూ, 4.దళిత విద్యార్థులకు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ, నరసరావుపేటలో గల కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొనడానికి బయలుదేరిన చిలకలూరిపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు జరుగుమల్లి చిన్నయ్య, మద్దుమాల రవి, బాణావతూ చిన్న నాయక్, బడుగు జాకబ్ రాజు, పిల్లి కోటి, కుల్లి పెద్ద పిచ్చయ్య, శానం శ్రీనివాసరావు, అడపా రాజు, బెజ్జం రవి, మాణిక్యరావు గట్టుపల్లి, శిఖా నాగరాజు, నాంపల్లి రమేష్, ఏసుబాబు, దేవయ్య, రాయని సుబ్బారావు, గొట్టిపాటి బాబు, ప్రసాద్, నంబూరి అంజి బాబు, శ్రీను, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## దిశ యాప్ మహిళలకు రక్షణ: రాజుపాలెం ఎస్ఐ షఫీ



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాలతో దిశ యాప్ స్పెషల్ డ్రైవ్ ను రాజుపాలెం ఎస్ఐ షఫీ ఆధ్వర్యంలో రాజుపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నిర్వహించారు . ఈ సందర్భంగా తన సిబ్బందితో పాటు మహిళా పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి దిశ యాప్ పై అవగాహన కల్పిస్తూ వారి వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ షఫీ మాట్లాడుతూ దిశ యాప్ అనేది మహిళలకు ఎంతో రక్షణగా ఉంటుందని ఆపద సమయంలో దిశ యాప్ అనేది అండగా ఉంటుందని పేర్కొన్నారు. దిశ యాప్ అనేది ఆడవారికి కాదు మగవారికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కె. పుల్లారావు, కానిస్టేబుల్ ఏ బసవయ్యా మండల మహిళ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తెదేపా బాదుడే బాదుడు



నరసాపురం, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆధుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 7వ వార్డు, మరియు నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామాలలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని వైసిపి ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు పలువురు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, మండల అధ్యక్షుడు వాతాడి ఉమా, మండల ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, సంధి నరసింహారావు, ఉద్దగిరి అచ్యుతరామయ్య, అప్పన రమేష్, కోటిపల్లి గోపాలం, సంకు భాస్కర నాయుడు, బోగిరెడ్డి ముత్యం, గుత్తుల రాధాకృష్ణ, కడలి నాగేశ్వరరావు, శంకరపు వెంకటేశ్వర్లు, వడ్డికాసులు, పెచ్చెట్టి శ్రీనివాస్, బైనపాలెం శంకర్, కటకంశెట్టి పెద్దిరాజు, పార్థసారథి, కడలి మోహన్, దొంగ మురళి, దొంగ పద్మారావు, కోలపర్తి శివ, నరసింహస్వామి, కడిమి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మనరాజాకు బండారు పరామర్శ



నరసాపురం, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నేత చల్లా పద్మావతి భర్త అమ్మనరాజాకు ఇటీవల కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరిగిన నేపథ్యంలో శుక్రవారం నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు హైదరాబాదులో ఉన్న చల్లా అమ్మనరాజా, కిడ్నీ దానం చేసిన ఆయన భార్య చల్లా పద్మావతిలను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాధవనాయుడు అమ్మనరాజా, పద్మావతిల ఆరోగ్యంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బండారు వెంట ఆయన సోదరుడు బండారు పటేల్ రాజానాయుడు పాల్గొన్నారు.

## వెంకయ్యనాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట: 1-జులై(ప్రజా పాలన ప్రతినిధి) :మిత్రులు, సదా తెలుగుప్రజల శ్రేయోభిలాషులు, తెలుగు భాషాభిమానులు అయిన గౌరవ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు. మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఆనందంగా వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నానని ఆకాంక్షించారు.

## పేటకు కొత్త ఫైర్ ఆఫీసర్



చిలకలూరిపేట: 1-జులై (ప్రజా పాలన ప్రతినిధి) అగ్నిమాపక అధికారిగా ఎ.అన్వేష్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు అగ్నిమాపక సేవల డిజీ ఉత్తర్వులు విడుదల చేశారు. అన్వేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కే.సునీల్ మాచర్లకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి ఉప్పాలల శరత్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

## రీ సర్వే కార్యక్రమమును పరిశీలించి తగు సూచనలు జారీ



చిలకలూరిపేట: 1-జులై(ప్రజా పాలన ప్రతినిధి) : జి.వసంత బాబు, స్పెషల్ కలెక్టర్ రీ సర్వే ప్రోగ్రాం, పల్నాడు జిల్లా వారు గొట్టిపాడు , చిన్న పసుమర్రు గ్రామముల నందు జరుగుతున్న రి సర్వే కార్యక్రమమును పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు ఇందు వెంట మండల సర్వేయర్, చిలకలూరిపేట వారు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 02, జులై 2022


## ఆర్థిక లబ్ధినిస్తున్న మోదీ దౌత్య నీతి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి ఎనిమిదేళు పూర్తయ్యాయి. ఈ ఎనిమిదేళ్ల కాలంలో భారత విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. నెహ్రూ తర్వాత, మోదీ హయాంలో మాత్రమే ప్రధానమంత్రి వ్యక్తిత్వం కేంద్రబిందువుగా భారతీయ విదేశీ విధానం అమలవుతోంది. అందుకే మోదీ, తాను అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు 114 విదేశీ పర్యటనలు చేశారు. కరుడుగట్టిన హిందూత్వ రాజకీయాలకు ప్రతీకగా ఉండి, గోధ్రా అల్లర్ల కారణాన అమెరికా వీసా నిరాకరణకు గురయిన నేత నరేంద్ర మోదీ. జాతీయ స్థాయి రాజకీయాలతో, అందునా దౌత్య విధానాల పట్ల ఆయన అవగాహనా శక్తిని పలువురు శంకించారు. 2014లో ప్రధానిగా మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు విదేశాంగ శాఖ ఉన్నతాధికారులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. ప్రత్యేకించి కీలకమైన గల్ఫ్ ముస్లిం దేశాలతో ఎటువంటి సంబంధాలు నెరపుతారనేది అంతటా ఉత్కంఠ రేపింది. అయితే అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ స్వతంత్ర భారత చరిత్రలో గల్ఫ్ దేశాలతో బలమైన మైత్రికి బాట వేసిన ఘనతను మోదీ మాత్రమే దక్కించుకున్నారు. గల్ఫ్ దేశాల రాచకుటుంబాలతో సత్సంబంధాల కొరకు మోదీ ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ పలు సత్ఫలితాలను సాధిస్తున్నారు. ఇటీవల మరణించిన యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ అధ్యక్షుడు, అబుధాబి రాజు అయిన శేఖ్ ఖలీఫా అల్ నహ్యాన్ మృతి పట్ల భారతదేశంలో అధికారికంగా ఒకరోజు సంతాప సూచక దినాన్ని పాటించారు. అధికారిక మర్యాదల ప్రకారం ప్రధాని కంటే ముందు వరుసలో ఉండే ఉప రాష్ట్రపతిని సంతాపాన్ని తెలియజేయడానికి అబుధాబికి పంపించడం ఇందులో భాగంగా జరిగింది. సౌదీ, అబుధాబి యువరాజులతో కలిసిన ప్రతిసారి మోదీ వినమ్రంగా వ్యవహరించే తీరు చూడముచ్చటగా ఉంటుంది. శరవేగంగా ఇంధన వినియోగం పెరుగుతున్న దేశాలలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. ఇంధన దిగుమతులకై భారత్ గణనీయంగా అరబ్బు దేశాలపై ఆధారపడింది. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వినియోగదారుడు, విక్రయదారుడి సంబంధంగా మాత్రమే కొనసాగిన ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పరస్పర ఆర్థిక ప్రయోజనాల దిశగా మార్చిన ఘనత మోదీదేననడంలో సందేహం లేదు. పెట్రోలియం అవసరాలకు తోడుగా సుమారు 80 లక్షల మంది ప్రవాస భారతీయులు గల్ఫ్ దేశాలలో పని చేస్తూ ప్రతి నెల తమ ఆదాయాన్ని విదేశీ మారక రూపంలో మాతృభూమికి పంపిస్తున్నారు. ఈ దృష్ట్యా గల్ఫ్ దేశాలతో స్నేహ సంబంధాలు భారత్‌కు కీలకం. గల్ఫ్ దేశాలు వేర్వేరుగా నిర్వహించే సార్వభౌమిక సంపద నిధి (సావరిన్ వెల్త్ ఫండ్ ఎస్‌డబ్ల్యూఎఫ్) పెట్టుబడుల కొరకు అమెరికా, యూరోప్ దేశాలు నిరంతరం ప్రయత్నిస్తున్నప్పుడు తామెందుకు ప్రయత్నం చేయకూడదని మోదీ సర్కార్ ఆలోచించింది. ఆ దిశగా అనేక ముందడుగులు వేసి పురోగతి సాధిస్తోంది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ దేశాల నుంచి భారీ పెట్టుబడులను సాధించడంతో పాటు అబుధాబిలో హిందూ ప్రార్థనా మందిర నిర్మాణానికి కూడ ప్రధాని మోదీ విశేషంగా తోడ్పడ్డారు. యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, భారత్‌ల మధ్య రేపటి నుంచి కార్యాచరణ రూపం దాల్చనున్న 'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం' (సిఇపిఏ) ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో అత్యంత అరుదైన చరిత్రాత్మక ఘట్టం. అనేక భారతీయ ఉత్పత్తుల ఎగుమతులకు ఊతమిచ్చే ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మాములు విషయం కాదు. మధ్యప్రాచ్య అరబ్బు, ఆఫ్రికా, ఈశాన్య ఐరోపా దేశాల ఎగుమతులకు స్థావరమైన యుఏఇతో ఈ రకమైన సువిశాల ప్రయోజనాలు కల్గిన వాణిజ్య ఒప్పందాన్ని సాధించిన ఘనత నరేంద్ర మోదీకే దక్కుతుంది. అసలు ఈ రకమైన ఒప్పందాన్ని ఏ ఇతర దేశంతో ఇప్పటి వరకు యుఏఇ చేసుకోలేదు. ఆ మాటకొస్తే భారత్ కూడా గత ఒక దశాబ్ద కాలంగా ప్రపంచంలోని ఏ దేశంతోనూ చేసుకోలేకపోయింది. ప్రధాని మోదీ అబుధాబి రాజు శేఖ్ మోహమ్మద్‌తో పెంపొందించుకున్న సాన్నిహిత్యంతో మాత్రమే ఇది సాధ్యమైంది. ప్రస్తుత 50 బిలియన్ డాలర్ల ఎగుమతులను రానున్న అయిదేళ్ల కాలంలో 100 బిలియన్ డాలర్లకు పెంచడం లక్ష్యంగా భారతదేశం ఈ 'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం'ను చేసుకున్నది. అమెరికా ప్రోత్సాహంతో యుఏఇ ఇజ్రాయిల్ మధ్య మొదలయిన వాణిజ్య సంబంధాల నేపథ్యంలో భారతదేశ ఒప్పంద ప్రాధాన్యం ఎనలేనిది. బంగారం అభరణాల నుంచి ఔషధాల వరకు అనేక ఉత్పత్తుల దిగుమతులపై సుంకాన్ని సడలించడం ఈ ఒప్పందం ప్రధానాంశం. నిజామాబాద్ పసుపు, కోస్తాంధ్ర మత్స్య ఉత్పత్తులు, తమిళనాడు లుంగీలు మొదలగు అనేక ఉత్పత్తుల ఎగుమతులు, మున్ముందు ఇంకా ఎన్నో వ్యాపార ఒప్పందాలకు మార్గం సుగమమయింది. బంగ్లాదేశ్, వియత్నాం, పాకిస్థాన్‌లు దుబాయి మీదుగా తమ చౌక ఉత్పత్తులను భారత్‌కు సునాయసంగా ఎగుమతి చేయకుండా అనేక ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఈశాన్య ఐరోపా, ఆఫ్రికాలలో నూతన అవకాశాలకు, మరీ ముఖ్యంగా అక్కడ చైనాతో పోటీపడడానికి ఈ ఒప్పందం తోడ్పడుతుంది. యుఏఇతో పాటు ఇతర గల్ఫ్ దేశాలతో కూడా 'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాల'ను కుదుర్చుకోవడానికి మోదీ సర్కార్ చేస్తున్న ప్రయత్నాలను అభినందించాలి. మొత్తానికి ఎనిమిదేళ్ల కాలంలో విదేశాంగ విధానంలో మోదీ చేసిన కృషి ప్రశంసనీయం.

# వెలిసిపోతున్న వారసత్వ వైభవాలు




'ఎవరు ముఖ్యమంత్రి అయినా, ఆ మహాశయుడిని నిర్దేశించే రిమోట్ కంట్రోల్ ఎల్లప్పుడూ నాతోనే ఉంటుంది' ఈ విలక్షణ నిర్మొహమాట మాటలు ఎవరు అన్నారో మరి చెప్పాలా?! బాల్ థాక్రే. ఏ సందర్భంలో అన్నారో కూడా చెప్పనివ్వండి. 2004 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన సమయాన విలేఖర్లు ఆ పెద్ద మనిషిని ఒక ప్రశ్న వేశారు : బీజేపీ–శివసేన కూటమి గెలిచిన పక్షంలో సంభావ్య ముఖ్యమంత్రిగా మీ కుమారుడు ఉద్ధవ్ థాక్రేను పరిగణనలోకి తీసుకుంటారా? ఈ ప్రశ్నకే ఆయన అలా నిక్కచ్చిగా సమాధానమిచ్చారు. ఇరవై సంవత్సరాలు కూడా గడవక ముందే థాక్రే అభిజాత్యం పట్ల చరిత్ర నిర్దయగా వ్యవహరించింది. ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వం పతనమయింది. శివసేనలో అంతర్గత తిరుగుబాటు వల్లే అది జరిగింది. అంతేనా? 'రిమోట్ కంట్రోల్' సైతం మాతోశ్రీ (థాక్రేల గృహం) నుంచి వెళ్లిపోయింది. అర్ధ శతాబ్ది క్రితం మహారాష్ట్ర అస్మిత (ఆత్మ గౌరవం) ఉద్ధరణకు 'భూమి పుత్రుల' ఉద్యమంగా ప్రారంభమైన శివసేన ఇప్పుడు అస్తిత్వ సంక్షోభంలో ఉంది! శివసైనికులకు తమ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మాత్రమే కనిపిస్తోంది. ముంబైలో నడుస్తున్న చరిత్ర శివసేనకు మహా ఇబ్బందికరమైన పరిస్థితే, సందేహం లేదు. ఈ దురవస్థ ఎందుకు ప్రాప్తించింది? మహా శక్తిమంతుడైన ఒక వ్యక్తిపై ఆధారపడిన కుటుంబ –కేంద్రిత ప్రాంతీయ పార్టీలు ఏదో ఒక దశలో అస్తిత్వ సంక్షోభాన్ని తప్పక ఎదుర్కొంటాయి. శివసేన ఇప్పుడు అటువంటి అస్తిత్వ ప్రమాదాన్నే ప్రాక్షికంగా చవిచూస్తోంది. పార్టీ వ్యవస్థాపకుడు క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలిగిన తరువాత పార్టీ ఆధిపత్యం నిరాటంకంగా కొనసాగేలా అతడి వారసులు దీక్షా దక్షతలతో వ్యవహరిస్తున్నారా? లేదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక అఖిలేశ్ యాదవ్, బిహార్‌లో ఒక తేజస్వి యాదవ్, పంజాబ్‌లో ఒక సుఖ్‌బీర్ బాదల్, కర్ణాటకలో ఒక హెచ్‌డి కుమారస్వామి... ఇంతెందుకు, కాంగ్రెస్ పార్టీ ప్రథమ కుటుంబ గాంధీలకు వంశపారంపర్య విశేషాధికారాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. వారసత్వంగా పార్టీపై పెత్తనం దక్కినా అధికార ప్రాభవం లభించడం లేదు. ఆదర్శప్రాయమైన వారసత్వ రాజకీయాలకు ఉదాహరణగా తరచు మన్నన పొందుతున్న బిజూ జనతాదళ్ అధినేత, ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సైతం ఆ క్రమక్షీణతకు మినహాయింపుగా లేరు. నవీన్ బాబు తరువాత ఎవరు? అనే ప్రశ్న బిజూ జనతాదళ్ భవిష్యత్తులో ఎదుర్కోనున్న సవాల్‌ను ప్రతిబింబిస్తోంది. ఒక్క డిఎంకె మాత్రమే, అధినేత ముత్తువేల్ కరుణానిధి మరణానంతరం తమిళనాట రాజకీయాలలో తన ప్రాబల్యాన్ని తిరుగులేని రీతిలో నిలబెట్టుకోగలిగింది. కారణమేమిటి? కార్యకర్తలకు పార్టీ పట్ల చెక్కుచెదరని అంకిత భావమే అని చెప్పి తీరాలి. శివసేన సైతం కార్యకర్తల ఆధారిత పార్టీయే అనడంలో మరో అభిప్రాయం లేదు. పార్టీ శాఖల్లో కార్యకర్తల అభిప్రాయానికే ప్రథమ పరిగణన. ఇదొక ప్రత్యేకమైన వ్యవస్థ. అన్ని శాఖలను సమైక్యంగా ఉంచడంలో బాల్ థాక్రే వ్యక్తిత్వం, నాయకత్వ దక్షత కీలక పాత్ర వహించేది. రాజకీయ వ్యంగ్య చిత్రకారుడుగా జీవితాన్ని ప్రారంభించి రాజకీయవేత్తగా పరిణమించిన బాల్ థాక్రే అద్వితీయ నాయకుడు. సాటిలేని మేటి. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టడంలో మహానేర్పరి. ఎన్నికలలో ఒక్కసారి కూడా పోటీ చేయని బాల్ థాక్రే తన పార్టీకి తిరుగులేని నాయకుడు. ఆయన మాటే తుది నిర్ణయం. సీనియర్ నాయకులు, అట్టడుగు కార్యకర్తలు ఒకే విధేయతతో వ్యవహరించేవారు. భయ భక్తులతో మెలిగేవారు. ప్రాంతీయ, జాతీయ ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహిస్తూనే బాల్ థాక్రే మహాశయుడు బహిరంగంగా 'థోక్షాహి' (హింసాత్మక బెదిరింపుల) రాజకీయాలను ఆమోదించారు, ప్రోత్సహించారు. బాల్ థాక్రే జన సమ్మోహన శక్తి అసాధారణమైనది. కుమారుడు ఉద్ధవ్ తన తండ్రికి నకలుగా వ్యవహరించేందుకు ఎన్నడూ ప్రయత్నించలేదు. ఇది అభినందించదగ్గ విషయమే. అయితే ఒక ఉదారవాదిగా తనకు ఒక సొంత గుర్తింపును తెచ్చుకునేందుకు రాజకీయవేత్తగానే కాదు, శివసేన నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వాధినేతగా కూడా ఉద్ధవ్ ప్రయత్నించారు. పులి తన చారలను మార్చుకోలేదన్న సత్యాన్ని ఆయన విస్మరించారు. శివసైనికుల 'కీర్తి' ఏమిటి? దశాబ్దాలుగా ముంబై వీధి పోరాటకారులుగా వారు పేరు పొందారు. ఆ శ్రేణుల్లో భ్రష్ట కార్మికుల సంఖ్య తక్కువేమీ కాదు. క్రికెట్ పిచ్‌లు తవ్వివేయడం, పాకిస్థానీ కళాకారుల కార్యక్రమాలను అడ్డుకోవడం, ప్రత్యర్థుల దక్షిణ భారతీయులు కానివ్వండి లేదా ముస్లింలు కానివ్వండి పై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడడం శివసైనికుల 'పేరు ప్రతిష్ఠ'ల చిట్టాలో ప్రముఖంగా ఉన్నాయి. ఐదు దశాబ్దాల కాలంలో శివసైనికుల 'శత్రువు' పలుమార్లు మారాడు కానీ పార్టీ రణ ప్రియ వ్యవహార శైలి పదునెక్కిందేగాని ఇసుమంత కూడా మారలేదు. శివసేనలో ప్రస్తుత అసాధారణ తిరుగుబాటునకు నాయకత్వం వహించిన ఏక్‌నాథ్ షిండే కూడా పులు కడిగిన ముత్యమేమీ కాదు. ఆయనకు మార్గదర్శి అయిన ఆనంద్ ధిఘే ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి థానేలోని ఒక ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మరణించాడు. ఆ ఆసుపత్రిపై దాడికి పాల్పడిన మూకకు నాయకత్వం వహించిన ఘనత ఈ షిండే మహాశయుడికి ఉంది. మృదువుగా మాట్లాడే ఉద్ధవ్, జెస్యూట్ కళాశాలలో విద్యాబ్యాసం చేసిన ఆయన కుమారుడు ఆదిత్య శివసేన రాజకీయాల నాగరీక పార్శ్వానికి ప్రతినిధులే అయినప్పటికీ పార్టీ 'పూర్వ ప్రతిష్ఠలు' తొలగిపోతాయా? వీధి పోరాటకారుల వైఖరి అంత త్వరగా మారిపోతుందా? మారదు కనుకనే ఉద్ధవ్ వ్యవహార శైలి, నిర్ణయాలపై పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్న సణుగుడు, గొణుగుడు తక్కువేమీ కాదు. హనుమాన్ చాలిసా చదువుతానని పట్టుపట్టిన మహారాష్ట్ర ఎంపీ ఒకరిపై శివసేన ప్రభుత్వం దేశద్రోహ నేరారోపణ మోపింది. ఇది శివసైనికులను విభ్రాంతపరిచింది. చాలా మంది గాభరా పడ్డారు. పార్టీ నాయకత్వ వైఖరిలో 'లౌకికవాద' మార్పుతో రాజీపడలేకపోయారు. అనేక మంది గాభరా పడ్డారు. థాక్రే కుటుంబంలోని తిరుగుబాటుదారు రాజ్ థాక్రే శివసైనికుల అయోమయ పరిస్థితిని తన రాజకీయ లబ్ధికి చక్కగా వినియోగించుకున్నారు. పర్యావరణ సమస్యల పరిష్కారం పట్ల ఆదిత్య థాక్రే నిబద్ధత కొనియాడదగిందే, సందేహం లేదు. అయితే శివసైనికులకు తమ యువనేత తీరుతెన్నులు అర్థం కావడం లేదు. అస్తిత్వ రాజకీయాల భావోద్వేగ అంశాలకు కాకుండా వాతావరణ మార్పుకు ఆదిత్య ఎందుకు ప్రాధాన్యమిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. శివసేనలో ఇదొక అంతర్గత అలజడి. అది కేవలం సైద్ధాంతిక, తరాల మధ్య పోరు మాత్రమే కాదు. దీనికి తోడు మహారాష్ట్రలో శివసేన రాజకీయ పలుకుబడిని స్వాయత్తం చేసుకునేందుకు బీజేపీ ఉద్దేశపూర్వకంగా ప్రయత్నించింది. జాతీయ పాలక పక్షం ఇందుకు పూనుకోకపోతే శివసేనలో చీలిక సంభవించేది కాదు. ఇదొక వాస్తవం. ఈ విషయాన్ని మరింత నిశితంగా చూద్దాం. శివసేన, బీజేపీలు 1988లో తొలిసారి సన్నిహితమయ్యాయి. కలసికట్టుగా రాజకీయ ప్రస్థానం చేసేందుకు నిర్ణయించుకున్నాయి. భాగస్వామ్య సూత్రాలు స్పష్టమే. మహారాష్ట్రలో శివసేనకు ప్రాధాన్యం, జాతీయ రాజకీయాలలో బీజేపీ మార్గమే శిరోధార్యం. ప్రభవిస్తోన్న హిందూత్వ జాతీయవాద రాజకీయాలే సమరశీల 'మరాఠీ మనూస్' పార్టీ, హిందీ భాషా ప్రాంతాల ప్రధాన రాజకీయ శక్తి బీజేపీ మధ్య బంధాన్ని పటిష్ఠం చేశాయి. ఈ పరస్పర ప్రయోజనకర బంధమే మహారాష్ట్రలో మరాఠాల ప్రాబల్యమున్న కాంగ్రెస్ గుత్తాధిపత్యానికి సవాల్‌గా పరిణమించింది. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిపత్యానికి ఇది మొట్ట మొదటి సవాల్. బీజేపీ, శివసేనలు పరస్పరం దగ్గరవడమనేది ఒక 'ఆచరణాత్మక అవసరం' అని ఆ రాజకీయ సంకీర్ణ నిర్మాత దివంగత ప్రమోద్ మహాజన్ ఒకసారి వ్యాఖ్యానించారు. ఒక కూటమిగా ఏర్పడేంతవరకు శివసేన, బీజేపీలకు మహారాష్ట్రలో 1 శాతం చొప్పున ఓట్లు మాత్రమే లభించేవి. ఇరు పార్టీలూ కలిసి మహారాష్ట్రలో 1995లో తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఈ రాజకీయ సమస్కంధుల మధ్య మిత్ర బంధం క్రమేణా సుదృఢమయింది. 2014 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ ఘన విజయం సాధించింది. దీంతో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేసేందుకు సాహసించింది. నాటి బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా వ్యూహరచన ఫలించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో ఏకైక పెద్ద పక్షంగా బీజేపీ ఆవిర్భవించింది. పార్టీ నాయకుడు దేవేంద్ర ఫడణవీస్ ముఖ్యమంత్రి అయ్యారు. ఎన్నికల అనంతరం శివసేన మళ్లీ బీజేపీ పక్షాన చేరింది. ప్రభుత్వంలోనూ భాగస్వామి అయింది. అయితే గాయపడ్డ పులిలా ఉండిపోయింది. 2019లో బీజేపీతో శివసేన తెగతెంపులు చేసుకుంది. ఎన్నికల అనంతరం ఎన్‌సిపి, కాంగ్రెస్‌తో కలిసి 'మహారాష్ట్ర వికాస్ అఘాడీ' కూటమిగా ఏర్పడింది. 2014లో బీజేపీ వ్యవహరించిన తీరుపై ఇలా 'ప్రతీకారం' తీర్చుకుంది. 2019 వంచనకు ప్రతిఘటనే 2022 తిరుగుబాటు. శివసేన, బీజేపీ రాష్ట్ర నాయకుల మధ్య వైషమ్యాలు బాగా పెరిగిపోయాయి. ఎంతగా పెరిగిపోయాయంటే పగలు తీర్చుకునేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను నిస్సిగ్గుగా దుర్వినియోగం చేయడం జరుగుతోంది. ఉద్ధవ్ థాక్రే పక్షాన ఉన్నవారు ఈడీ నుంచి తీవ్ర సమస్యల నెదుర్కొంటున్నారు. తిరుగుబాటు వర్గంలో వారికి 'రక్షణ' తప్పక లభించగలదని మరి చెప్పనవసరం లేదు. సరే, ఉద్ధవ్ థాక్రే ఇప్పుడేమి చేయనున్నారు? మళ్లీ బీజేపీ పక్షాన చేరుతారా లేక మహారాష్ట్ర వికాస్ అఘాడీతోనే ఉంటారా? ఏ కూటమితోనూ సంబంధం లేకుండా ఒంటరిగా ఉండిపోతారా? కీలక ముంబై మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు రాబోతున్నాయి. తప్పటడుగు వేయడానికి వీలులేదు. మొత్తం మీద థాక్రే కుటుంబ రాజకీయ వారసత్వమేకాదు, మహారాష్ట్ర రాజకీయాలలో శివసేన మనుగడ కూడా ప్రమాదంలో పడిందనేది స్పష్టం.

# బీడు సెలకలు

గడ్డి పోగుల్ని ఒళ్ళు నిండా కప్పుకుని
వెచ్చగా నిద్రపోతాంది పొలం
రాళ్ళ సవ్వడి సంగీతానికి
ఉట్లగడ్డి తలూపతాంటే
గడ్డిపువ్వు పళ్ళికిలిత్తా నవ్వుతాండాది
రైతు వచ్చేది లేదు
మడక పట్టి దున్నేది లేదు
పిచ్చి మొక్కల యుద్ధ భేరికి
నేల బీటలువారి పోతాంటే
గాలి విసురు దుమారం పక్కుమంది
సంచుల్లో విత్తనాలు
ఊపిరాడక పుచ్చిపోతాంటే
చీడ పురుగు నాట్యమాడుతాంది
అరువు కరువు కాలనాగై
బుసలు కొడతా మీదికెగబడతాంటే
కర్షక బొందిలో పాణం
గుటకలు మింగుతా కూచుండాది
కొయ్యబొమ్మ లెక్కన నేటి పాలన
తెర చాటున తొంగిచూత్తాంటే
దిక్కుతోచని స్థితి మంచమెక్కినాది
మొహం కడగని బీడు సెలకలు
పాలిపోయినట్టు కనిపిత్తాంటే
సాలళ్ళ గొంతు ఎండిపోయిండాది
గుబురు గుట్టలన్నీ నిండుగా
పరక ఊసలు బాదం పీచుతో
ఉరకలేత్తా ఎగబడి పోతాంటే
బీడు సెలక గుండె బరువెక్కినాది
ముంగారు కాలం మీదికొచ్చినా
అదును చేయలేని సగటు బతుకు
ఆవులిస్తా ఓ మూలకు ఒరిగిపోతాంటే
కాలం పకపకా నవ్వేసినాది
వాన కార్తి మేఘాల్ని వెంటేసుకుని
సైనికాధికారిలా శంఖం పూరిస్తాంటే
డొల్ల జేబు రైతు బతుకు
భోరున విలపిత్తాండాది.



**– నరెద్దుల రాజారెడ్డి,**

# పండుగలా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**నియోజవర్గంలోని అన్ని మండలాల్లో ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన నాయకులు**

**రాష్ట్ర జలవలల శాఖ మాత్యులు అంబటి ఆదేశాల మేరకు ప్రజలతో మమేకమవుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు**



సత్తెనపల్లి: ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజక వర్గంలో నకరికల్లు,ముప్పాళ్ళ, రాజుపాలెం,సత్తెనపల్లి రూరల్ మండలాల పరిధిలో ఎంపిక చేసిన గ్రామాల్లోరాష్ట్ర జల వనరు శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు ఆయా మండలాల నాయకులు ప్రజాప్రతినిధులు మహిళలు, వృద్ధులకు, వికలాంగులకు నేరుగా ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. మండల స్థాయి నాయకులు అధికారులు పింఛన్ల పంపిణీలో స్వయంగా పాల్గొనడంతో గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. సమస్యల నాయకులకు వివరిస్తున్నారు. పించన్ దారుల సమస్యలను అడిగి తెలుసుకుని వారిని పరామర్శిస్తున్నారు. ఒకటో తేదీనే పించను అందటంతో ఆయా వర్గాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. రాజుపాలెం మండలం ఉప్పలపాడు పంచాయతీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు ,ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి,జానీస్థానిక నాయకులు తదితరులున్నారు. నకరికల్లు మండలం చాగల్లు గ్రామంలో మండల కన్వీనర్ భవనం రాఘవ రెడ్డి అవ్వా తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ ఘణంగా పింఛన్లు పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మే చారపు అనురాధ,స్థానిక నాయకులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముప్పాళ్ళ మండలం లో బొల్లవరం గ్రామంలోశుక్రవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి మారూరి పద్మ, జడ్పీటీసీ సభ్యురాలు శిరిగిరి చంద్రకళ పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరిగి పింఛన్లను పంపిణీ చేసారు. గ్రామ సర్పంచ్ బద్దిగం పూజిత రామిరెడ్డి, మండల వైయస్సార్సీపీ నాయకులు మారూరి జగన్మోహన రామలింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ఎంపిటిసి కళ్ళం వీరభాస్కర్ రెడ్డి, జ మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సత్తెనపల్లి రూరల్ మండల కన్వీనర్, ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు ఆధ్వర్యంలో గోరంట్ల గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జైపాల్ పృథ్వీ నందిగామ యలమంద ఇతర మండల నాయకులు ఎంపీడీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నియంత్రణలో అధికారులు సహకరించాలి: కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం



కావలి జులై 1ప్రజాపాలన ప్రతినిధి :ప్లాస్టిక్ వినియోగం తో పర్యావరణ పరిరక్షణ తో పాటు ప్రజా జంతువుల కు ప్రాణ హని కలిగించే ప్లాస్టిక్ నియంత్రణకు అధికార యంత్రాంగం తమ సహకారం అందించి సహకరించ వలసిన అవసరం ఉందని రాష్ట్ర కన్సు మర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం స్టేట్ సెక్రటరీ టి శేషయ్య కోరారు శుక్రవారం జర్నలిస్ట్ క్లబ్ లో ఆయన మాట్లాడుతు ప్లాస్టిక్ వలన అనర్థాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తయారీ విక్రయం వినియోగం నిషేదం విధించడం జరిగిందని ఇందుకు కేంద్రం విడుదల చేసిన నిషేధ చట్టం ప్రతులను చూపారు వ్యాపారులు ప్లాస్టిక్ వలన అనర్థాలను గుర్తించి నియంత్రణ లో సహకరించాలని కోరారు ప్రజలు అనర్థాలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ వినియో గించ కుండ గుడ్డ సంచులను వాడాలని కోరారు తాము అధికారుల సహకారం పొందుతాయని అలాగే ప్రజలు అర్థం చేసుకొని ప్లాస్టిక్ వాడరాదు అని అన్నారు అలాగే పందుల మల విసర్జన వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే వీటి సంచారం ఉండకుండా చూసుకోవాలి అని అన్నారు కల్తీ పాల వలన ప్రజా రోగ్యం కాపాడు కోవాలి అని అన్నారు పెదవులకు వేసే దాణా లో విషగులికలు ఉంటున్నాయని అన్నారు అనంతరం ఆర్ డి ఓ సినా నాయక్ మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు ఇందులో కమిటీ ప్రతి నిధులు హనుమాన్ రెడ్డి మల్లి కార్జు న రమేష్ శివ ప్రసాద్ శివయ్య రవి చంద్ర మహేంద్ర హరి బాబు సి హెచ్ మల్లి కార్జున లు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వైసిపి ప్లీనరీ సమావేశంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



విజయవాడ జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి:గుంటుపల్లి సిఏ కన్వెన్షన్ నందు ఎన్టీఆర్ జిల్లాస్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, సహ చర ఎమ్మెల్యేలతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ పథకం ప్రారంభించిన సర్పంచ్



నరసాపురం, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం పంచాయతీలోని యర్రంశెట్టివారి పాలెం, తెలగంశెట్టివారి మెరక, చవ్వాకుల హరిజనపేట, పితానిమెరక గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల వద్ద భోజన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టివారి పాలెం గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ పాల్గొని భోజనం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), తెలగంశెట్టి వాసు, యర్రంశెట్టి రాంబాబు, అంగన్వాడి టీచర్లు యర్రంశెట్టి తాయారు, రాజేశ్వరి, పిట్టా ఝాన్సీ, ఆరోగ్య కార్యకర్తలు చంద్రావతి, కార్యదర్శి కంచర్ల రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ఉప్పలపాడు గ్రామంలో పెన్షన్లు పంపిణీ



రాజు పాలెం ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం ఉప్పలపాడు పంచాయతీ పరిధిలోని పెన్షన్ లబ్ధిదారులకు జల వనరు శాఖ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలో ప్రతినెల పెన్షన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 6 గంటల నుండి ఉప్పలపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన నేపథ్యంలో పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఎక్కడో ప్రభుత్వ కార్యాలయంలో కూర్చొని పెన్షన్లు ఇచ్చే వారిని కానీ ఈ ప్రభుత్వంలో ఒక పండగ లాగా తమ ఇంటికి వచ్చి పెన్షన్లు పంపిణీ చేయడం తమకెంతో ఆనందాన్నిస్తుందని పెన్షన్ దారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాసరావు దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి రాజుపాలెం మాజీ ఎంపీపీ తిరుపతమ్మ వెంకటేశ్వర్లు ఉప్పలపాడు అభివృద్ధి కమిటీచైర్మన్ తులసి నాయక్ రాజుపాలెం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జానీ భాష వైసిపి నాయకులు లక్ష్మయ్య సీతరామయ్య గురవయ్య రెడ్డిగూడెం మాజీ ఎంపీటీసీ నాగులు మీరా వైసీపీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## నాడు టిడిపి కండువా కప్పుకుంటేనే పథకాలు... నేడు సంక్షేమం, అభివృద్ధి చూసి వైసిపిలోకి చేరికలు: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. జూలై 1 .(ప్రజాపాలన ప్రతినిధి): గతంలో టిడిపి కండువ కప్పుకుంటేనే పథకాలు వచ్చేవని ఇప్పుడు సంక్షేమ పథకాలను, గ్రామ అభివృద్ధిని చూసి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ సీపీలోకి చేరుతున్నారని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం నరసరావుపేట మండలంలోని కొండకావూరు సచివాలయం పరిధిలోని ఎక్కలవారిపాలెం గ్రామంలో పర్యటించారు. గడప గడపకు వెళ్లి మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలతో సమావేశమై జరుగుతున్న మేలును వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు టిడిపిని వీడి వైఎస్సార్సీపీ లో చేరగా... వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా వైఎస్సార్సీపీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాడు టిడిపి కండువా కప్పుకుంటేనే పథకాలు ఇస్తామని బెదిరించే వారని... నేడు కులం, మతం, పార్టీ చూడకుండా ఇస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసిపి లోకి చేరికలు జరగడం 2024 ఎన్నికల ఫలితాలకు సంకేతం అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత 15 సంవత్సరాలుగా కోటప్పకొండ సమీపంలో బొమ్మల ఆటల వారు కాలనీ కట్టించుకున్నారని కరెంటు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం ఆ కాలనీకి కరెంటు ఏర్పాటు చేస్తుందని త్వరలో ఆ కాలనీకి వెలుగు వస్తుందని అన్నారు. గత ప్రభుత్వం మాటలు చెప్పి మోసం చేసిందని ఎక్కడ అభివృద్ధి దాఖలు కనబడటం లేదని అన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన మోసపు మాటలు నమ్మి ఓట్లు వేశామని ఇప్పుడు వైసీపీ పాలనలో సంతోషంగా ఉన్నావని ప్రతి ఒక్కరు అంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో పెన్షన్ తెచ్చుకోవాలంటే పంచాయతీ ఆఫీస్ దగ్గరికి వెళ్లి ఎండలో గంటలు గంటలు నిలబడాలని చాలా ఇబ్బందులు పడ్డామని ప్రతినెల నడవడానికి ఓపిక లేకపోయినా అక్కడికి వెళ్లి ఎంతో ఇబ్బంది పడుతూ పెన్షన్ తెచ్చుకునే వాళ్ళమని ఇప్పుడు వైయస్సార్ గవర్నమెంట్ లో జగనన్న ప్రభుత్వం తెల్లవారుజామున ఇంటికి వచ్చి వాలంటరీ తలుపు కొట్టి పెన్షన్ డబ్బులు ఇస్తున్నారని మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. జగన్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారన్నారు. రాబోయే ఎన్నికలలో వైఎస్ జగనన్న ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని, నరసరావుపేట నియోజకవర్గంలో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మరలా ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## కపిలవాయి విజయ్ కుమార్‌ను సన్మానించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు



నరసరావుపేట.జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) : రెండోసారి గోల్డ్ మార్కెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన కపిలివాయి విజయకుమార్ ను సన్మానించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు. శుక్రవారం కపిలవాయి విజయకుమార్ నివాసంలో విజయ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన విజయకుమార్ ని ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. కపిలవాయి కుటుంబం పేదలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎంతో అండగా ఉండే కుటుంబాన్ని అన్నారు. పేదలకు ఏ అవసరం ఉన్న మేమున్నామంటూ ముందుకు వచ్చి ఎన్నో కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. నరసరావుపేటలో మొట్టమొదటిసారిగా ఎస్ఎస్ఎన్ కళాశాలను నిర్మించి ఎంతో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన ఘనత కపిలవాయి కుటుంబానికి చెందుతుందని అన్నారు. నిస్వార్థ సేవకుడి గా విజయకుమార్ సేవలు అందించారు .కరోనా కాలంలో లక్షల రూపాయల ఖర్చుతో ఎంతోమంది పేదలకు బియ్యం, సరుకులు, కూరగాయలను అందించి వారికి అండగా ఉన్నారని అన్నారు. పట్టణంలో ఎంతో మంది పేదవారికి కష్టం వస్తే కపిలవాయి కుటుంబం వైపు చూస్తారని ఎంతోమందిని ఆర్థికంగా ఆదుకున్న ఘనత కపిలవాయి కుటుంబానికి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు పంగులూరు విజయ్ కుమార్, కందుల ఎజ్రా , పిచ్చి బాబు, పున్నయ్య, మార్కు, కృపా ఛానల్ సుధీర్, దేవదానం, పౌలు తదితరులు పాల్గొన్నారు.

## సీతాలంబ అమ్మవారి 12 వ వార్షికోత్సవ వేడుకలు



చిలకలూరిపేట: 1-జులై(ప్రజా పాలన ప్రతినిధి): నాదెండ్ల మండలం, గణపవరం గ్రామంలో వైభవంగా జరిగిన సీతాలంబ అమ్మవారి 12 వ వార్షికోత్సవ వేడుకలో గౌరవ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎంపీ గారు పాల్గొన్నారు.

## 12 గంటల పని దినాన్ని రద్దు చేయాలని నిరసన



పల్నాడు జిల్లా నరసరావుపేట .జూలై 1.(ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలో 12 గంటల పని దినాన్ని రద్దు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో మంది బలం ఉందని 44 కార్మిక చట్టా రద్దుచేసి నాలుగు కోడులుగా విభజన చేసి 12 గంటల పని దినాన్ని ప్రవేశ పెట్టటాన్ని ఏఐటీ యు సీగా తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాం. భవిష్యత్తులో యాజమాన్యాలకి కార్మికులను బానిసలుగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కోడులను తీసుకు వచ్చిందని ఆయన అన్నారు 8 గంటల పని దినాల కోసం పోరాటం చేసి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు తక్షణమే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, సిహెచ్ సత్యనారాయణ రాజు, ఏఐటి యుసి నాయకులు బ్రహ్మయ్య, నాగేశ్వరావు, సుబ్బారావు , వెంకటేశ్వర్లు సాంసంగ్ గౌసు తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి జనసేన భరోసా



మచిలీపట్నం టౌన్ జూలై 01 ప్రజాపాలన :జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనవాణిజనసేన భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండిరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు 3వ తేదీన విజయవాడలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని (3వ తేదీ ఆదివారం ఉదయం 10.00 గంటలు నుండి మధ్యాహ్నం 3.00 గంటల) వరకు బందరు రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం బాధితుల పక్షాన రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వయంగా వినతిపత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ సంపాదించిన దాంతోనే రాజకీయాలకు ఖర్చు చేస్తూ. కౌలు రైతులను ఆదుకున్నారని బాధితుల పక్షాన పోరాటం కోసం ప్రజలకు దగ్గరగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు జనవాణి జనసేన భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు ఉదయం నుండి మద్యాహ్నం వరకు పవన్ కళ్యాణ్ ప్రజలకు అందుబాటులో ఉంటారని అక్కడకు వచ్చిన వారితో మాట్లాడి వారి సాదక బాదకాలను వినటంతో పాటుగా వారిలో భరోసా కల్పించటం అవసరం అయిన వారి సమస్యలపై పోరాటం చేసి, అండగా నిలబడి బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకు వెళ్తారని తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ నిర్వహించాలని రాష్ట్ర పార్టీ ఆలోచిస్తుందని అయితే ముందుగా విజయవాడ,విశాఖ ,తిరుపతి, తో పాటుగా ప్రదాన పట్టణాల్లో జనవాణి జనసేన భరోసా కార్యక్రమాలను కొనసాగించి ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ పవన్ కళ్యాణ్ కృషి చేస్తారని జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి: ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు



నందిగామ జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి: అనా సాగ రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి నా డు-నేడు కార్యక్రమం లో భాగంగా రూ. 1.43 కోట్లతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణానికి -అభివృద్ధి పనులకు శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం శంకుస్థాపన నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చే సిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన రెడ్డన్నా రు,అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టడంతో పాటు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను -సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు రూ. 1.43 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఇన్చార్జ్ చైర్మన్ మాడుగుల నాగరత్నమ్మ , కమిషనర్ డాక్టర్ జయరామ్ , ఏ ఈ ఫణీశ్రీనివాస్ , వార్డ్ కౌన్సిల్ సభ్యులు ,పాఠశాల ఉపాధ్యాయులు ,వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# డాక్టర్స్ డే సందర్భంగా రక్తదానం చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్



నరసరావుపేట జులై 01 (ప్రజాపాలన ప్రతినిధి) : రానున్న పది రోజుల్లో ముఖ్యమైన వైద్య సేవలను నూతన గా నరసరావుపేట లింగంగుంట్ల లో నిర్మించిన భవనంలోకి మార్చడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి అన్నారు. శు క్రవారం ఉదయం లింగంగుంట లో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనములో వైద్య విధాన పరిషత్, ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్, రోటరీ, లయన్స్, మరియు రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రక్తదాన శిబిరం ప్రారంభోత్సవం అనంతరం స్వయంగా రక్తదానం చేసి రక్తదానం చేస్తున్న వారిలో స్ఫూర్తిని నింపారు. రక్తదానం అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతం అనంతరం మాట్లాడుతూ పల్నాడు జిల్లాను ఆరోగ్య శాఖ విభాగం లో ముందుండేలా అందరు డాక్టర్లు సహకరించాలని కోరారు. తాను విధుల్లో చేరినప్పటి నుంచి డాక్టర్స్ డే సందర్భంగా ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతున్నదని అదేవిధంగా ఈరోజు ఇక్కడ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. అతి తక్కువ సమయంలోనే ఇంతమంది రక్త దాతలను సమీకరించి శిబిరాన్ని ఏర్పాటు చేయడం సహకరించిన డి సి హెచ్ ఎస్, వైద్య విధాన పరిషత్, డాక్టర్ల సహాయ సహకారాలు చాలా గొప్పవని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అభివృద్ధికి తోడ్పడుతుందని అదేవిధంగా వైద్య వృత్తి పలు వ్యాధుల నుండి ప్రాణాపాయ స్థితి నుండి రక్షిస్తుందని ఈ రెండు వృత్తులు తనకెంతో ప్రీతిపాత్రమైన వి అని ఆయన తెలిపారు. పల్నాడు జిల్లాలో అక్షరాస్యత శాతం కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత 53 శాతానికి పడిపోయిందని ఆయన అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న వైద్యులు ఒక టీమ్ స్పిరిట్ తోటి పనిచేసి శిశు మరణాలు, మాతృ మరణాలు నివారించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా మదర్ అండ్ చైల్డ్ కార్డుల విషయంలో అవగాహన పెంపొందించి మరింత మందికి లబ్ధి చేకూరేలా చూడవలసిన అవసరం ఉందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఆధునీకరించిన తరువాత ఆయా కేంద్రాలలో డెలివరీలు శాతం పెరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రక్తదాతల ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డి సి హెచ్ ఎస్ శ్రీ రంగారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అతి తక్కువ సమయంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అదేవిధంగా డాక్టర్స్ డే ఎందుకు జరుపుకోవాలి అనే విషయంపై విపులంగా వివరించారు. ప్రముఖ వైద్యులు మరియు రాజకీయవేత్త పశ్చిమ బెంగాల్ తొలి ముఖ్యమంత్రి అయిన బి.సి.రాయ్ జన్మదిన సందర్భంగా పురస్కరించుకొని ఈ డాక్టర్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెంట్ మంత్రి నాయక్ ప్రముఖ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రక్తదాతల ను వ్యక్తిగతంగా అందరిని పరామర్శించారు అదేవిధంగా సీనియర్ డాక్టర్లను ఘనంగా సత్కరించారు.

# కార్పోరేషన్ల రుణాలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము, ధైర్యం వైసీపీ పాలకులకు ఉందా?



మచిలీపట్నం టౌన్ జూలై 01 ప్రజాపాలన :మూడేళ్ల వైసీపీ పాలనలో కనీసం ముగ్గురికైనా ఎస్సీ, మాదిగ, రెల్లి కార్పోరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చారా... తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాచవరపు ఆదినారాయణ.ఎస్సీ, మాదిగ, రెల్లి అభివృద్ధి కొరకు ఏర్పాటుచేసిన కార్పోరేషన్లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాచవరపు ఆదినారాయణ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసి అనంతరం జిల్లా కలెక్టరేట్ సి సెక్షన్ సుపరిడెంట్, షమునున్నసాబేగం కు ఎస్సీ, మాదిగ, రెల్లి కార్పోరేషన్లకు వెంటనే నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేసి, ధర్నా చౌక్ లో నిరసన తెలియజేయడమైనది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి టీడిపి మచిలీపట్నం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాచవరపు ఆదినారాయణ మీడియాతో మాట్లాడుతూ.ఏపీ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ 1964 ప్రకారం జీవో ఎంఎస్ నెంబర్ 100 రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాల అభ్యున్నతి కోసం ప్రత్యేక దృష్టి సారించేలా మూడు ప్రత్యేక కార్పోరేషన్లు అట్టహాసంగా ఏర్పాటు చేసి, ఆ కార్పోరేషన్లకు నిధులు ఇవ్వకుండా వైసీపీ పాలకులు ఎస్సీ, మాదిగ, రెల్లి కులస్తులను అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.కార్పోరేషన్లు ఏర్పాటుచేసిన ప్రధాన లక్ష్యం నెరవేరకపోగా, దళిత వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి పూర్తిగా దెబ్బతింటోందని దుయ్యబట్టారువైసీపీ మూడు సంవత్సరాల పరిపాలనలో ఆ కార్పోరేషన్ ద్వారా రుణాలు గాని, స్వయం ఉపాధి యూనిట్లు గానీ ఇవ్వలేదన్నారు.గత టీడిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా భూములు లేని ఎస్సీలకు రూ.135 కోట్లు ఖర్చుపెట్టి 3,000 ఎకరాల భూములు కొని అందజేశాం అన్నారు.రైతులకు ట్రాక్టర్లు, నిరుద్యోగ ఎస్సీ యువతకు పవర్ ఆటోలు, జేసీబీ లు, ప్రోక్లైన్లు ఇచ్చామని, డ్రైవింగ్ లైసెన్స్ ఉ న్నవారికి ఇన్నోవా, ఇటియోస్ కార్లు ఇచ్చామన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న 1888 మందికి రూ.75 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేశామన్నారు.ఎన్టీఆర్ విదేశీ విద్య, అంబేద్కర్ ఓవర్సీస్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలు రద్దుచేసి దళితుల విద్యార్థుల భవిష్యత్తుకు వైసీపీ పాలకులు గండి కొట్టారు అన్నారు.వైసీపీ ప్రభుత్వ మూడు సంవత్సరాల పరిపాలనలో దళితులకు ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము, ధైర్యం వైసీపీ పాలకులకు ఉందా అని ప్రశ్నించారు.వేలాది ఎకరాల దళిత అసైన్డ్ భూములు లాక్కున్నారు, వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ రాష్ట్రంలో దళితులపై దాడి జరగని రోజు లేదు అన్నారు.ఎస్సీ, మాదిగ, రెల్లి కులాలకు చెందిన వారు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రతినిధులు, కె. కిషోర్, కొల్లూరి నురేష్, దిరిశం వెంకట్రావు, చాటపల్లి వెంకట భాగ్యరాజు, తటుకూరి శ్రీకాంత్, ఐ.వెంకటరత్నం, భీమడోలు జయరాజు, చంద్ర వెంకటేశ్వరరావు తదితరులతో పాటుగా తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్ పాల్గొన్నారు

## విజయసాయిరెడ్డి ని కలసిన దామిశెట్టి



కావలి జులై 1 ప్రజాపాలన ప్రతినిధి :హైదరాబాద్ లో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి నివాసంలో శుక్రవారం దామిశెట్టి బాల సురేష్ బాబు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ఆషాఢ ప్రత్యేక అభిషేకాలు పూజలు



కంచికచర్ల జులై 1 ప్రజాపాలన ప్రతినిధి:ఆషాఢ మా సంలో మొదటి శు క్రవారము స్థానిక శ్రీ మహాలక్ష్మి అ మ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కాకాని సుమన్ శర్మ తెలిపారు ఈ సందర్భంగా ఆయన ఆషాఢ మాసం పురస్కారానికి చేసుకొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అభిషే కాలు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, వివిధ రకాల పూ లతో పూజలు నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలకరిచండం జరిగింది. అమ్మవారికి నైవేద్యం పెట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన లలిత అష్టోత్తర శతనామా వళిక, అమ్మ వారికి పారాయణం చేసి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ నెల8తేదీ శు క్ర వారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ఆషాఢ మాసం సారె తీసుకువెళ్ళడం జరుగుతుందని భక్తులు ఈ కార్యక్ర మంలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగల రని ఆలయ ప్రధాన అర్చకులు కాకాని సుమన్ శర్మ తెలిపారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన, సౌకర్యాలు !! :ఎమ్మెల్యే పేర్ని నాని



మచిలీపట్నం కలెక్టరేట్ జూలై 01 ప్రజాపాలన :మనబడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మార్చుతున్నారని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అన్ని సౌకర్యాలు కల్పించడంతో ప్రభుత్వ పాఠశాలలో నేడు సీటు దొరకడం ఎంతో కష్టమవుతుందని మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య ( నాని ) పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధి13 వ డివిజన్ లోని రైలుపేట ప్రాథమికోన్నత పాఠశాలలో 47 లక్షల వ్యయంతో “నాడు – నేడు” 2 దశ పనులు, అలాగే , 2 వ డివిజన్ పరిధిలోని యడమా జగన్మోహన రావు ప్రాథమిక పాఠశాల, మాచవరంలో 16 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు భూమిపూజ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలతో పాటు విద్యా బోధనలో మార్పు తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం దృష్టిని సారించిందని ఈ పథకం ద్వారా పేద–మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించబోతోందన్నారు. ఉపాధ్యాయులు మూస ధోరణిలో కాకుండా కొత్త తరహాలో బోధిస్తేనే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని ఒకప్పుడు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని స్కూళ్ల పరిస్థితి నుంచి నేడు అడుగడుగునా అభివృద్ధి కనిపిస్తోందని తెలిపారు. విద్యార్థులకు యూనిఫారమ్ పంపిణీ దగ్గర్నుంచి పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకం వరకు వినూత్న మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. . అలాగే క్లాసుల్లో ఫర్నీచర్, టాయిలెట్లు కార్పొరేట్ హంగులతో ఏర్పాటు చేశారని చెప్పారు. పాఠశాలల్లోని ఆవరణ పచ్చని మొక్కలతో ఎంతో ఆహ్లదకరంగా ఉండేటట్టు ఏర్పాట్లు జరగడం గమనార్హమన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ , డిప్యూటీ మేయర్ తంటీపూడి కవిత థామస్ నోబుల్ , డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు , మచిలీపట్నం మాజీ మునిసిపల్ ఛైర్మెన్, పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు షేక్ సలార్ దాదా , 13 వ డివిజన్ కార్పొరేటర్ గాజుల శ్రీదేవి , ఇంఛార్జి గాజుల భగవాన్ , 2 డివిజన్ కార్పొరేటర్ పరింకాయల విజయ చందర్ , వివిధ డివిజన్ ల కార్పొరేటర్ లు, ఇంఛార్జి లు , మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్ జి. చంద్రయ్య , మునిసిపల్ ఇంజినీర్ త్రినాథరావు, డి ఇ, ఏ ఇ లు , స్కూల్ సూపర్ వైజర్ లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకార మహోత్సవంలో టీడీపీ జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ తాతయ్య



పెనుగంచిప్రోలు జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి: కొన కంచి గ్రామంలో గత 15 రోజుల క్రితం గ్రామంలో పాల సంఘానికి జరిగిన అధ్యక్ష ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మద్దతుతో సామినేని కోటేశ్వరరావు ఏకగ్రీ వం గా ఎన్నుకోబడ్డారు వారి ప్రమాణ స్వీకార మహోత్స వంలో టిడిపి జాతీయ కోశాధికారి %డ% మాజీ శాసన సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని అ ధ్యక్షునిగా ఎన్నుకోబడిన కోటేశ్వరరావుని, డైరెక్టర్లను పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కసుకుర్తి దశరథ రామా రావు,కనగాల రంగారావు తదితరులు పాల్గొన్నారు

## గర్భవతులు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాలలో సంపూర్ణ భోజనం



కంచికచర్ల జూలై 1ప్రజాపాలన ప్రతినిధి:ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పేరకలపాడు అంగన్వాడీ కేంద్రం లో శు క్రవారం గర్భవతులు, బాలింతలు, చిన్నారు లకు మధ్యాహ్నం వేడి వేడి సంపూర్ణ ఆహార పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సర్పంచ్ మన్నె సాత్విక మాట్లాడుతూ రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు అం గన్వాడీ కేంద్రాలలోనే వేడి వేడి ఆహారం అందించా ల ని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనిలో భా గం గా తల్లీబిడ్డలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యవం తులుగా చేసేందుకు అందిస్తున్న వేడి వేడి ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భవతులు బాలింతలు త మ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అంగన్వాడి కేం ద్రాల్లో అందించే సంపూర్ణ పౌష్టిక ఆహారం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ నలువ రాణి, పుష్ప కుమారి, గ్రామ సచివాలయ సిబ్బంది, గర్భిణీలు బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్క్యులర్ 172 ను వెనక్కి తీసుకోవాలి:ఎస్.ఎఫ్.ఐ



నందిగామ జూలై 1 ప్రజా పాలన ప్రతినిధి:జాతీయ విద్యావిధానం – 2020ని అమలు పరచటంలో భా గంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 172 సర్క్యులర్ను జారీ చేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కా ర్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూకొత్త మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలోని ప్రస్తుతం అమలులో ఉన్న 10o2 విద్యావిధానం స్థానంలో మూడంచెలుగా విద్యా సం స్థలను విభజిస్తున్నారు. అవి ఫ్రీ ప్రైమరీ పాఠశాల లు, ఫౌండేషన్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, అం గన్ వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీతో కలిపి ప్రీ ప్రైమరీ 1. ప్రీ ప్రైమరీ 2 లుగా పరిగణిస్తారు. అలాగే ప్రిప రేట రీ 1వ తరగతి మరియు 1,2 తరగతులను కలిపి ఫౌండేషన్ పాఠశాలలు ఏర్పాటు చేస్తారు. వీటిని ఏద్దై నా ప్రాజెక్టుగా గానీ లేదా సొసైటీకి కానీ అప్పగి స్తారు. తెలుగు భాషకు ప్రాధాన్యత నిచ్చారు. కానీ మన రా ష్ట్ర ప్రభుత్వం ఆంగ్ల భాషకు పట్టం కడుతూ మాతృ భాషా మాధ్యమాన్ని ఎత్తివేస్తూ తెలుగును మృతభా షగా మారుస్తుంది. త్వరలోనే రాష్ట్రంలో విద్యా సంక్షే ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థుల్ని, ఉ పాధ్యా యుల్ని గందరగోళ పరిచేవిగా ఈ నూతన విధానాలు ఉన్నాయి. విద్యావ్యవస్థలో మార్పులు పేరుతో విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యార్థి, ఉ పాధ్యాయ సంఘాలతో చర్చించకుండా వైఎస్. జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏకపకంగా నిర్ణయం తీసుకొ ని, అమలు పరిచేందుకు సిద్ధమవుతుంది. దీన్ని వి ద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అందరూ తీవ్రంగా వ్యతిరేకించాలి. అలాగే విద్యార్థులను ప్రాథ మిక విద్యకు దూరం చేసే వైపుగా, ప్రాధమిక విద్యా వ్యవస్థకు వాని కలిగించే వైపుగా ఉన్న సర్యులర్ నెం. 172 ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ నాయకులు,మార్కాపుడి. రవి,మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశం



బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: బాపట్ల నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో రెండో రోజుపాల్గొని లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అందరం కలిసి పనిచేసే జగన్మోహన్ రెడ్డి గారికి ఈసారి175 స్థానాలని మనందరం కలిసి మన జగన్మోహన్ రెడ్డి గారికి గిఫ్ట్ గా మన స్టేట్ మొత్తం కలిసి ఇవ్వాలని నందిగామ సురేష్ అందరికీ తెలియజేశాడు నేను ఎప్పుడు ఒక కార్యకర్తగా పనిచేస్తానని ఏ పదవి లేకపోయినా జగన్ అన్నగారి కోసం పార్టీలో ఒక కార్యకర్తల పని చేస్తానని పేనరీ సమావేశంలో తెలపడం జరిగింది.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30::ఆటోలలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించిన, వాహన అనుమతి పత్రాలు లేకపోయిన చర్యలు తప్పవని సిఐ కె.సతీష్ హెచ్చరించారు.కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా ఐపీఎస్ గన్నవరం డిఎస్పి విజయ్ పాల్ ఆదేశాల మేరకు ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై కిషోర్ అధ్యక్షతన హనుమాన్ జంక్షన్ సి.ఐ కె.సతీష్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో కాలేజీలు అధికంగా ఉన్నాయని విద్యార్థుల రాకపోకలకు ఆటోలను ఉపయోగిస్తున్న నేపథ్యంలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదని అలాగే అతివేగంగా ఆటోలను నడపరాదని మరియు విద్యార్థులు రోడ్డు దాటే క్రమంలో చూసి వాహనాలు నడపాలని ఆయన అన్నారు. ఆటోలలో టేప్ రికార్డులు సౌండ్ బాక్సులు ఏర్పాటుచేసిన యూనిఫామ్ లేకపోయినా అలాగే వాహన అనుమతి పత్రాలు ప్రతి ఒక్కరు తమ వాహనాలలో ఉ ఒడే విధంగా చూసుకోవాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అవినీతి వారసత్వాలు - సొంతడబ్బా ప్లీనరీలు: పేర్ని, కొడాలికి కొల్లు కౌంటర్



మచిలీపట్నం టౌన్ జూలై 01 ప్రజాపాలన :పిచ్చిమందు తాగి పిచ్చిపిచ్చిగా వాగుతున్న వైసిపి సంత ఇప్పుడు వారసత్వం అని కొత్త రాజకీయ నినాదాం ఎత్తుకుందని మాజీమంత్రి కొల్లు రవీంద్ర వైసిపికి కౌంటర్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కోడాలి నాని, పేర్ని నాని నిన్నటి వరకు అవినీతిలో అక్రమ వారసత్వం పంచుకున్నారు, ఆ అక్రమ సంపాదన కాపాడుకునేందుకు ఇప్పుడు వారసత్వం అంటున్నారు. పేర్ని నాని, కోడాలి నానీలు బందరునుండి మొదలు పెట్టి ఇటు ఒంగోలు అటూ శ్రీకాకుళం వరకు అవినీతి బురదాలో పోర్లారు, నియోజకవర్గాల్లో ఒక్క అభివృద్ధిలేదు గతంలో నేను చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటి వరకు ఒక అభివృద్ధి కార్యక్రమం చేసింది లేదు, గడప గడపకు వైసిపి అని వెళ్లారు ప్రజలు తరమి కొట్టారు, బస్సుయాత్ర అన్నారు అది కూడా చేయలేక పోయారు, ఇంకా మిగిలింగి ప్లీనరీ సొంత డబ్బా కొట్టుకునేందుకు వాళ్ళ కార్యకర్తలు, వాళ్లనాయకులు దొంగల ముఠా అంతా కలసి ప్లీనరీ పేరుతో పిచ్చిమందు తాగి పిచ్చి కూతలు కూస్తున్నారు. స్థాయిని మరచి విమర్శలు చేస్తున్నారు. అధికార, అవినీతి డబ్బు మదంతో నోటికి ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఎవరు అవినీతికి వారసులో, ఎవరు అభివృద్ధికి వారసులో ప్రజలు తెల్చేందుకు సిద్ధంగా ఉన్నారు. మీకు దమ్ము ధైర్యం వుంటే రండి అభివృద్ధిపై చర్చిద్దాం, గత మూడు సంవత్సరాలలో మీరు తెచ్చిన నిధులు ఎన్ని, నేను తెచ్చిన నిధులు ఎన్ని తెలుద్దాం అంటే దానికి ముందుకు రాకుండా వారసత్వం వంకాయి అని మాట్లాడుతున్నారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతపై దృష్టి మరల్చేందుకు చీపు ట్రిక్స్ ఇవ్వన్ని. ఎవరెన్ని వాగినా రాష్ట్ర ప్రజలు, బందరు ప్రజలు విజ్ఞులు వీరు ఎంచేస్తున్నారని ఆలోచిస్తున్నారు సరైన సమయంలో కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం అప్పుడు వారుసులు ఎవరో అవినీతిపరులు ఎవరో తెలుస్తుంది అని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రజలు సమస్యలు పరిష్కరించాలని కోరుతుంటే శాసన సభ్యులు పారిపోయే పరిస్థితి ఏర్పడింది. వైస్సార్ పార్టీ ప్లీనరీ సమావేశాలు నిర్వహించి, ఏదో సాధించేసము అని డబ్బాలు కొట్టుకుంటూ, వారసత్వ రాజకీయాల్లో మేము చేపిందె శాసనం అని వారికి వారే సీట్లు కేటాయించుకునే పరిస్థితి కి వచ్చారు. అసలు పార్టీలో సీట్లు కేటాయించేది అధిష్టానం అనే తీరు కూడా మర్చిపోయి వారికి వారే మేమె ఇక్కడ పోటీ చేసేది అని ప్రగల్భాలు పలికే సందర్భంగా వారికి ఇదే ప్రశ్న అని అడుగుతున్నాను. రాజకీయ వారసులు అంటే ప్రజల నుండి రావాలి కానీ వారసత్వంగా కాదు. తెలుగు దేశం పార్టీని విమర్శించే స్థాయి నీకు ఉందా కొడాలి నాని అని ప్రశ్నిస్తున్నాను. మచిలీపట్నం అభివృద్ధి గురించి మాట్లాడుతున్నావు ఏమి చేశావని ఓ అరుపులు అరుస్తున్నావు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు నువ్వు చేశావని చెప్పుకోవడానికి సిగ్గులేదా అని అడుగుతున్నాను. మచిలీపట్నం కానూరులో మట్టి అక్రమంగా నీ శాడో తరలించలేదా, అధికారులు కూడా ప్రజా ప్రతినిధులు కి ఒక న్యాయం , ప్రజలకి ఒక న్యాయం గా మాట్లాడుతున్నారు. మరో కొత్త జోకర్మంత్రి పెడనలో తయారయ్యాడు. మట్టి నుండి షాపుల వరకు కమిషన్ వ్యాపారంకి తెరలేపారు.సన్న బియ్యం ఇస్తా మని మాట తప్పి బియ్యం సప్లై చేసే వాహనాల నుండి ఇక్కడ మాజీ మంత్రి పేర్ని నాని దోపిడీకి తెరలేపి అవినీతికి మార్గదర్శకులుగా తయారయ్యారు.

పోతేపల్లి పొట్లపాలెం ప్రాంతంలో మాజీమంత్రి పేర్ని నాని వందల ఎకరాలు దోచుకుని మట్టి తరలింపు చేస్తూ, పేద ప్రజలను మోసం చేస్తూ గొడౌన్లు నిర్మించుకున్నది వాస్తవం కాదా, మచిలీపట్నం రైతులను మోసం చేసి నేషనల్ కాలేజీ దగ్గర స్థలాలు కబ్జా చేసి మంగళ లేరు శివారు ప్రాంతాల్లో నీ అనుచరుల ద్వారా మట్టి వ్యాపారం చేసి కోట్లు సంపాదించిన విషయం ఎవరి దగ్గర దాచి ప్రజలని మోసం చేస్తావని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి బయటకు రాకుండా ఎవరో ఒకరు స్క్రిప్ట్ ఇస్తే గాని మాట్లాడలేని పనికి మాలిన సీఎం జగన్ రెడ్డి ఉండటం ఆంధ్ర రాష్ట్ర దౌర్భాగ్యం. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ప్రజలకి సమాధానం చెప్పుకోలేక విదేశాలకు టూర్లు వేస్తూ సాకులు చెప్పి పారిపోయాడు. మాజీ మంత్రులు, ప్రస్తుత మంత్రులు మీ సీఎం కి భజన చేయటం ఆపి ప్రజలకి ఇప్పటికైనా సేవ చేసి బుద్ధి తెచ్చుకొండి. టీడీపీ గురించి అవాకులు చెవాకులు మాట్లాడితే సహించేది లేదు. మచిలీపట్నం నుండి నీకు బుద్ధి చెప్తామని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, మాజీ చైర్మన్ బాబా ప్రసాద్, పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కుంచెదుర్గా ప్రసాద్, కార్యదర్శి వెంకన్న, మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వర రావు, మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రమణ్యం, మాజీ రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ మరకాని పరబ్రహ్మం, కార్పోరేషన్ ప్రతిపక్షనాయకురాలు సమతా కీర్తి, కార్పోరేటర్లు సుధాకర్, అనిత, అన్నం శ్రీ ఆనంద్, రాష్ట్ర నాయకులు వంకా వెంకటేశ్వర రావు, సులేమాన్ వాలిశెట్టి తిరుమల రావు, సాంస్కృతిక రాష్ట్ర అధికార ప్రతినిధి, బోడ్డు నాగరాజు, మాజీ కార్పోరేటర్ తలారి రాంబాబు, ఎస్సీ సెల్ నాయకులు యువరాజు, లంకే హరికృష్ణ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి ప్రకాశరావు: అల్లాడి థెరిస్సా



హనుమాన్ జంక్షన్, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30::బాపులపాడు మండలం వీరవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనంలో గురువారం సీఈవో అలుగుల ప్రకాశరావు పదవీవిరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసిఎస్ ఛైర్ పర్సన్ అల్లాడి థెరిస్సా ,డైరెక్టర్లు గూడవల్లి రత్న సుధాకర్ ,గోళ్ల రంగారావు , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. అందరూ కలిసి ప్రకాశరావుకి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువలతో ఘన సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఛైర్ పర్సన్ అల్లాడి థెరిస్సా మాట్లాడుతూ 1984 క్లర్క్ గా చేరి అంచెలంచెలుగా సీఈవో స్థాయి ఎదిగే అన్నారు. 10 మంది ఛైర్మన్లుగా హాయంలో పనిచేశారు. డైరెక్టర్ గూడవల్లి సుధాకర్ మాట్లాడుతూ 34 సంవత్సరాలు పాటు పిఏసిఎస్ ప్రకాశరావు తన సర్వీసు అందించారన్నారు. రైతులకు,ఖాతాదారులకు మంచి సర్వీసు అందించి గుర్తింపు తెచ్చుకున్నారు. బ్యాంకు సీఈవో ప్రకాశరావు మాట్లాడుతూ తన సీఈవో గా 20 కోట్లు రుణాలు మంజూరు చేయించానని , డిపాజిట్లు 4 కోట్లు ,ధాన్యం కొనుగోలు 16 కోట్ల ఎరువులు 2 కోట్ల , రూపాయలు లావాదేవీలు చేశామని చెప్పారు. 2020-21 కోటిన్నర రూపాయలు నికర లాభం కొనసాగుతుందని, బ్యాంకు నూతన భవనం,కమ్యూనిటి హాల్ నిర్మాణాలు పూర్తి చేశారని ప్రకాశరావు తెలిపారు. రేపటి నుంచి నూతన సీఈవో చిల్లకంటి ఏసు బాధ్యతలు ప్రస్తుతం క్యాషియర్ గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్ పర్సన్ అల్లాడి థెరిస్సా , డైరెక్టర్లు గూడవల్లి రత్న సుధాకర్ , గోళ్ల రంగారావు , మాజీ సెక్రటరీ నందమూరి బాబురావు, ఆత్మూరి బాలాజీ , మోర్ల అంజనేయలు , బ్యాంకు ఉద్యోగులు చిల్లకంటి ఏసుబాబు, కానూళ్ల బాలాజీ ,మండాది అనిత లంక అనందకుమార్ , చింతగుంట కాళీదాసు , ఖగ్గా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దైవసమానులైన వైద్యులను సన్మానించి గౌరవించుకోవడం అందరి బాధ్యత -శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యం.డి.డాక్టర్ తాడివలస. దేవరాజు



చీరాల, జూలై 1, ప్రజాపాలన : వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా, మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా, ప్రజలకు సేవ చేస్తున్న దైవ సమానులైన వైద్యులను సన్మానించి, గౌరవించుకోవడం అందరిబాధ్యత అని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి చీరాల అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు లు మాట్లాడుతూ, అనేక ఉచిత వైద్య శిబిరాలలో, పేదవాడి ఆరోగ్యం కోసం,తమ విలువైన సేవలు అందిస్తున్న వైద్యులకు సన్మానం చేయడం, రోటరీ క్లబ్ బాధ్యతని తెలిపారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో "రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి - చీరాల" అధ్యక్షులు నన్నపనేనిరామకృష్ణ అధ్యక్షతన, డాక్టర్స్ డే సందర్భంగా, డాక్టర్ ముకేశ్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రవితేజ, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ టి.కుమార్ లకి, శాలు వాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందజేసి సత్కరించి, పూల దండలతో సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నాగమల్లేశ్వర రావు, మువ్వల వంశీకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస.దేవరాజు, రావి వెంకటరమణా రావు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెరీ గుడ్ వెంకటేష్.., అని భుజం తట్టి మెచ్చుకున్న బాలినేని



చీరాల, జూలై 1, ప్రజాపాలన : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో చీరాలలో గెలిచేది ఖాయమని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు ఆత్మ విశ్వాసాన్ని వెలిబుచ్చారు. వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా ప్లీనరీసమావేశానికి, చీరాల నుండి, భారీ ర్యాలీగా పెద్దసంఖ్యలో వైసిపినాయకులు, కార్యకర్తలతో వెళ్లిన కరణం వెంకటేష్‌బాబు, సమావేశం ప్రారంభించడానికి ముందు, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ తరఫున గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలో పేతం చేయడానికి తీసుకుంటున్న చర్యలు, నియోజకవర్గంలో చేపడుతున్న, చేపట్టనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమ ప్రణాళిక వివరా లను, బాలినేనికి, చీరాల వైసీపీ ఇంచార్జ్ కరణంవెంకటేష్ బాబు వివరించారు. పరిశీలించిన బాలినేని,.., గో ఎ హెడ్ అంటూ,అభినందించి, భుజం తట్టి ప్రోత్సహించారు. వెంకటేష్ వెంట,చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులున్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఆస్తినష్టం



కావలి జూలై 1ప్రజాపాలన ప్రతినిధి :కావలి మండలం చెన్నయ్యపాలెం పంచాయతీ పరిధిలోని పాముకుంటపాలెం కు చెందిన ఉప్పాల శ్రీనివాసులు గౌడ్ ఇల్లు గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు తగలబడి దగ్ధం అవ్వటం వల్ల ఆస్తినష్టం జరిగింది 24 గ్రాములు బంగారం రెండు లక్షల 50 వేల రూపాయల నగదు కాలిపోవడం జరిగింది. మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి , కావలి ఆర్డిఓ శీనానాయక్ ఫోన్ చేసి విషయాన్నీ తెలియజేశా రు. ఆర్డీఓ భాదితులను పరామర్శించారు. అధికారులు, కోసూరు గోవిందయ్య గౌడ్ సంఘం నాయకులు ఆలపాకు రవి గౌడ్ , రూరల్ అధ్యక్షులు దద్దాల ప్రభాకర్ గౌడ్ , నెల్లూరు జిల్లా యువత ఉపాధ్యక్షులు ఉప్పాల శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అల్లూరి విగ్రహ ఆవిష్కరణకు తెదేపా సంఘీభావం



భీమవరం, జూలై 1 (ప్రజాపాలన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అజాదికా అమృత్ ఉత్సవాల నిర్వహణలో భాగంగా స్వాతంత్ర విప్లవ పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు 30 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ వేడుకకు భీమవరం నియోజకవర్గ తెదేపా నేతలు సంఘీభావం తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్.ఆర్.కే.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్డులో అల్లూరిలోగో, జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి ఏఎస్ఆర్ పార్క్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దకు చేరుకొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న అజాదికా అమృత్ ఉత్సవాల ద్వారా స్వతంత్ర సమరయోధుల కుటుంబాలను గుర్తిస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని దేశ ప్రధాని మోడీ పర్యటనలో తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ భీమవరం పట్టణంలో అల్లూరి సీతారామరాజు 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న క్షత్రియ నాయకులను అభినందించారు. పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లూరి విగ్రహ ఆవిష్కరణకు విచ్చేస్తున్న ప్రధాని మోడీ పర్యటనకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మిలతో సహా ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొననున్నారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మేరగాని నారాయణమ్మ, కొల్లేరపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, రేవు వెంకన్న, కౌరు పృధ్విశంకర్, ఎద్దు ఏసుపాదం, ఎండి నౌషాద్, గునుపూడి తిరుపాల్, మామిడిశెట్టి ప్రసాద్, మాదాసు కనకదుర్గ, కోళ్ల నాగబాబు, నిలాతి రమేష్, చెల్లబోయిన గోవింద్, చేల్లబోయిన సుబ్బారావు, ఎండి షాభు, పామర్తి వెంకటరామయ్య, కటికల పల్లారావు, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, విజ్జురోతి రాఘవులు, కోళ్ళ సీతారాం, కొండవీటి శ్రీనివాస్, పివిటి రాజు, భూపతిరాజు బుచ్చిరాజు, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గొట్టుముక్కల విశ్వనాథరాజు, పచ్చమట్ల సూర్యనారాయణరాజు, పడమట సోమేశ్వర రావు, పాలా శ్రీరామదాస్, మండవల్లి ఈశ్వర్, తుంపూడి వెంకటకృష్ణగుప్తా, ఎస్కే రబ్బానీ ,ఎండి ఫిరోజ్, పడమట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బాపట్ల జిల్లా వైసిపి ప్లీనరీ సమావేశం..హాజరైన చీరాల ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్



చీరాల, జూలై 1, ప్రజాపాలన : బాపట్ల లో జరుగుతున్న వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ప్లీనరీ సమావేశకార్యక్రమానికి, సహచర శాసనస భ్యులు, జిల్లా స్థాయి పార్టీ నాయకులు, మంత్రులతో కలిసి, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల నియో జకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్‌బాబు లు హాజరైయ్యారు. చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణం. వెంకటేష్ బాబు నే తృత్వం లో, భారీ ర్యాలీగా మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ ప్లీనరీ సమావేశానికి తరలి వె ళ్లారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రకాశం,నెల్లూరు, బాపట్ల జిల్లాల, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, ఒంగోలు శాస నసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి,గౌరవ అతిథి గా,రాజ్యసభ సభ్యులు, బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ, విశిష్ట అతిథులుగా బాపట్ల జిల్లా మంత్రి మేరుగ నాగార్జున, లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు లు హాజరు అయ్యారు. డిప్యూటీ స్పీకర్, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పర్యవేక్షణలో, దిగ్విజయవంతం గా నిర్వహించిన ఈ ప్లీనరీ సమావేశంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, పార్టీ ప్లీనరీ పరిశీలకులు నేదురు మల్లి రామ్ కుమార్, పర్చూరు ఇంచార్జి రావి రామనాథం బాబు, అద్దంకి ఇంచార్జి బాచిన కృష్ణ చైతన్య, వై.యస్.ఆర్.సీపీ ఎంపీపీలు, జడ్పీటీసీ లు, సర్పంచ్ లు,ఎంపీటీసీలు, పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవ ట్రస్ట్, కృష్ణ జ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో వైద్యులకు సత్కారం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జులై 01:ఆపద్బాంధవ చారిటబుల్ ట్రస్ట్, కృష్ణ జ్యోతి దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం గుడివాడ పట్టణంలోని పలువురు వైద్యులకు సత్కారం చేశారు. ప్రముఖ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుడివాడ అధ్యక్షులు డాక్టర్ పాలడుగు వెంకటరావు, సీనియర్ వైద్యులు డాక్టర్ సోమురు వెంకటరావు, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ లింగం నాగేంద్రనాథ్, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ పిన్నమనేని ప్రశాంత్ లకు దుశ్యాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మత్తి శ్రీకాంత్,ట్రస్ట్ బాధ్యులు నందూరు ఉమాశంకర్, సాగిరాజు ఉదయ భాస్కర్ రాజు, చింతా రామకృష్ణ, సిహెచ్ చంద్రశేఖర్, సి ర్ర కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించడం దుర్మార్గపు ఆలోచన - బాపట్ల జిల్లా టీడీపీ యస్.సి సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్ బాబు



పర్చూరు, జూలై 1, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా దారి మళ్లించి, ఎస్సీల అభివృద్ధిని అటకెక్కించారని, బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్ బాబు ఆరోపించారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా, ఎస్సీ కాలనీలలో రోడ్లన్నీ సిమెంట్ రోడ్లతో నిండిపోతే, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ కాలనీలన్నీ, బురదమయంగా తయారయ్యాయని, అలాగే ఎస్సీ కార్పొరేషన్ మూడు భాగాలుగా విభజించి, నిధులు కేటాయించకుండా, ఎస్సీలను అవమానించడాన్ని సురేష్ బాబు తప్పుపట్టారు. గతంలో చంద్రబాబు నాయుడు ఎస్సీల సంక్షేమం కోసం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా, కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి, ఎస్సీలను సంక్షేమం వైపు పరుగులు పెట్టిస్తే, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎస్సీలను అభివృద్ధికి ఆమడ దూరంలో నెట్టేస్తున్నారని, ఇటువంటి విధానం విడనాడకపోతే, రానున్న రోజుల్లో రాష్ట్రంలోని ఎస్సీలంతా ఏకమై, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయ సమాధి కడతారని, సురేష్ బాబు అన్నారు. ఎస్సీలను విదేశీ విద్యకు దూరం చేసిన దుర్మార్గుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని ఎద్దేవా చేశారు.

## టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్ సింగిల్స్ విభాగంలో విన్నర్‌గా సాయికుమార్ తంగెళ్లమూడి



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :- టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్‌లో పాల్గొనడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారులుగా గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని యువత సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భీమాస్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్ ఆర్గనైజర్ సాయికుమార్ తంగెళ్లమూడి అన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని లైఫ్‌స్టైల్ బిల్డింగ్‌లోని శ్మాష్ జోన్‌లో ఈ నెల 28 నుంచి జరుగుతున్న జాతీయ స్థాయి బీమాస్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్-5 గురువారంతో ముగిసింది. టోర్నమెంట్ నిర్వహణకు భీమాస్ ఫిట్నెస్ జిమ్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఈ సందర్భంగా భీమాస్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్ నిర్వాహకులు సాయికుమార్ తంగెళ్లమూడి మాట్లాడుతూ ప్రతి నెలా జాతీయ స్థాయిలో జరిగే టోర్నమెంట్‌లో భాగంగా జూన్ మాసంలో సింగిల్స్, డబుల్స్‌లో జరిగిన పోటీల్లో 35 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. సింగిల్స్ క్యాటగిరిలో విన్నర్‌గా సాయికుమార్ తంగెళ్లమూడి, రన్నర్‌గా గౌతం అభిలాష్, సెకండ్ రన్నర్‌గా అబ్దుల్ ముజీబ్ నిలిచారని పేర్కొన్నారు. అదేవిధంగా డబుల్స్ కేటగిరిలో విన్నర్లుగా సాయికుమార్ తంగెళ్లమూడి, పావులూరి విద్యాసాగర్ నిలిచారని పేర్కొన్నారు. రన్నర్స్‌గా రవి గుప్తా, బాలకార్తీక్ నిలవగా వీరిలో సెకండ్ రన్నర్స్‌గా గౌతం అభిలాష్, నిఖిల్ మైలవరపు నిలిచారని తెలిపారు. టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్‌లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా క్రీడాకారులను తయారు చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్నవారు ప్రతి నెలా జరిగే టోర్నమెంట్‌లో పాల్గొనాలని కోరారు. టోర్నమెంట్ నిర్వహణ, క్రీడాకారుల శిక్షణకు స్పాన్సర్‌గా శ్మాష్ జోన్ మేనేజ్‌మెంట్ అందిస్తున్న సహకారానికి ఈ సందర్భంగా సాయికుమార్ తంగెళ్లమూడి కృతజ్ఞతలు తెలిపారు.



## జక్కన్నకి నో చెప్పి కెరీర్ లోనే పెద్ద తప్పు చేసిందట



తపన అనే సినిమా తో దాదాపుగా ఇరవై సంవత్సరాల క్రితం తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ అర్చన.. అలియాస్ వేద. కెరీర్ ఆరంభంలో ఈ అమ్మడి పేరు విషయంలో కాస్త గందరగోళం ఉండేది. కాని ఇప్పుడు ఈమె పూర్తిగా అర్చనగా అందరికి సుపరిచితురాలు అయ్యింది. తెలుగు బిగ్ బాస్ సీజన్ 1 లో సందడి చేసిన ఈ అమ్మడు ప్రస్తుతం ఫ్యామిలీ లైఫ్ ను ఎంజాయ్ చేస్తోంది.నటిగా సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన ఈమెకు స్టార్ డమ్ మాత్రం దక్కలేదు. చేసిన పాత్రలకు గుర్తింపు అయితే దక్కింది కాని.. ఎప్పుడు కూడా ఆఫర్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ పరిస్థితికి ఆమె స్వయంకృతం కూడా ఒక కారణం అన్నట్లుగా మీడియా వర్గాల్లో టాక్ ఉంది. ఆమె కూడా తాజాగా అలీతో సరదాగా టాక్ షో లో ఆ విషయం నిజమే అన్నట్లుగా వ్యాఖ్యలు చేసింది.ఎన్టీఆర్ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన యమదొంగ సినిమా లో ఒక ప్రత్యేక సాంగ్ లో అర్చన కనిపించింది. ఆ సాంగ్ ద్వారా ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. హీరోయిన్ గా చేస్తున్న సమయంలో స్పెషల్ సాంగ్ చేసి తప్పు చేశాను అనుకుందట. ఆ సమయంలోనే మగధీర సినిమాలో ఈమెకు అవకాశం వచ్చింది. అందులో కూడా ఒక ప్రత్యేక సాంగ్ అవ్వడం వల్ల నో చెప్పిందట.మగధీర సినిమాలో ఏ పాత్రకు అనే విషయాన్ని అర్చన చెప్పలేదు కాని.. సలోని పోసించిన పాత్రకు మొదట అర్చనను అడిగి ఉంటారు అనేది టాక్. ఆ విషయం పక్కన పెడితే మగధీర సినిమాలో నటించక పోవడం వల్ల రాజమౌళి నుండి ఒక మంచి ఆఫర్ మిస్ అయ్యిందని అర్చన ఆవేదన వ్యక్తం చేసింది.ఒక వేళ మగధీర చేసి ఉంటే ఖచ్చితంగా తదుపరి సినిమా అంటే మర్యాద రామన్న లో అర్చనకు అవకాశం ఉండేది. తద్వారా ఇండస్ట్రీలో స్టార్ గా గుర్తింపు దక్కి ఉండేది అంటూ ఆమె అభిప్రాయం. నిజంగానే అర్చన మగధీర సినిమా ను కాదని పెద్ద తప్పు చేసింది. అయితే ఇండస్ట్రీలో ఇలాంటి తప్పిదాలు జరుగుతూనే ఉంటాయి.మగధీర సినిమాకు నో చెప్పడం తన కెరీర్ లోనే అతి పెద్ద తప్పు అన్నట్లుగా అర్చన కూడా తాజాగా అలీ తో సరదాగా టాక్ షో లో పాల్గొంది. భర్త తో కలిసి టాక్ షో లో పాల్గొన్న అర్చన పలు విషయాలను షో లో చెప్పుకొచ్చింది. వచ్చే వారంలో ప్రసారం కాబోతున్న షో కు సంబంధించిన ప్రోమో వచ్చింది. ఆ ప్రోమో వైరల్ అవుతోంది.

## అల్లూరిగా ఫస్ట్ లుక్ లో శ్రీవిష్ణు స్టన్నింగ్ అవతార్.!




మాన టాలీవుడ్ లో ఉన్నటువంటి ప్రెజెంట్ జెనరేషన్ యంగ్ హీరోస్ తమ టాలెంటెడ్ ఆకట్టుకునే అతి తక్కువ మందిలో నటుడు శ్రీ విష్ణు కూడా ఒకడు. తనదైన సింపుల్ నటనతో ప్రతి సినిమాలో తాను ఆకట్టుకుంటాడు. అయితే తన నుంచి పలు మాస్ రోల్స్ కూడా పడ్డాయి కానీ ఈసారి మాత్రం అంతకు మించిన మాస్ ని తాను చూపించబోతున్నాడు అనిపిస్తుంది.తాను హీరోగా నటిస్తున్న లేటెస్ట్ సినిమా "అల్లూరి" పై మంచి బజ్ ఉంది. ఇక ఈ సినిమాలో అయితే తాను పవర్ ఫుల్ పోలీస్ గా నటిస్తున్నట్టు కన్ఫర్మ్ కాగా ఇప్పుడు ఈ సినిమా నుంచి మేకర్స్ స్టన్నింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ప్రదీప్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ శ్రీ విష్ణు మేకోవర్ స్టన్నింగ్ గా ఉందని చెప్పాలి.తన లుక్ చూస్తే ఈ సినిమా కోసం తాను బాడీ కూడా చాలా సాలిడ్ గా మార్చినట్టు అనిపిస్తుంది. ఇంకా తన మీసకట్టు, సినిమా క్యాప్షన్ అంతా చూస్తే ఈ సినిమాలో తన పాత్ర ఎంత స్ట్రాంగ్ గా ఉంటుందో అర్ధం అవుతుంది. మొత్తానికి అయితే ఈ పోస్టర్ మాత్రం మంచి అంచనాలు పెంచింది. ఇక ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా లక్కీ మీడియా వారు నిర్మాణం వహిస్తున్నారు.

# మరోసారి ప్రభాస్ అనుష్క కాంబో?



స్టార్ హీరోయిన్ అనుష్క బాహుబలి సినిమా తర్వాత స్పీడ్ పెంచుతుంది అనుకుంటే ఆ తర్వాత ఆమె మరింత నెమ్మదిగా సినిమాలో చేసుకుంటూ వెళుతుంది. నిశ్శబ్దం సినిమా తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాని అనుష్క తదుపరి ప్రాజెక్టును యూవీ క్రియేషన్స్ లోనే చేయడానికి ఒప్పుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో నవీన్ పోలిశెట్టి కథానాయకుడుగా నటిస్తూ ఉండగా హీరో కంటే ఎక్కువ వయసు ఉన్న మహిళగా అనుష్క కనిపించబోతోంది.డిఫరెంట్ ఏజెస్ గ్రూప్ లవ్ స్టోరీ గా రాబోతున్న ఆ సినిమా కోసం అనుష్క కాస్త బరువు కూడా తగ్గనుందట. అయితే ఇంకా ప్రాజెక్ట్ మాత్రం మొదలవ్వలేదు. ఇక ఇంతలో ఆమెకు మరిన్ని అవకాశాలు వస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే అనుష్క మాత్రం ఇప్పుడు ఎంత పారితోషికం ఇచ్చినా కూడా కమర్షియల్ పాత్రలో నటించడానికి ఏమాత్రం ఆసక్తి చూపించడం లేదు. కేవలం తనకు నచ్చిన సినిమాలు మాత్రమే చేసుకుంటూ వెళ్లాలని అనుకుంటుంది.ఇక రీసెంట్ గా అనుష్క ప్రభాస్ తో కూడా సినిమా చేసేందుకు చర్చల్లోకి వెళ్లినట్లు సమాచారం. మారుతీ దర్శకత్వంలో ప్రభాస్ ఒక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే.హారర్ కామెడీ డ్రామా గా కాబోతున్న ఆ సినిమాకు రాజా డీలక్స్ అనే టైటిల్ కూడా అనుకున్నట్లు తెలుస్తోంది. ఇంకా ఆ ప్రాజెక్టు పై అఫీషియల్ క్లారిటీ ఇవ్వలేదు. కానీ జరగాల్సిన పనులన్నీ కూడా కొనసాగుతున్నట్లు సమాచారం.ఇప్పటికే ప్రత్యేకంగా ఒక భారీ బంగ్లా సెట్ నిర్మాణం కూడా జరిగిందని చెబుతున్నారు. ఇక అనుష్కను అందులో ఒక హీరోయిన్ గా అనుకుంటున్నారట. సినిమాల్లో మొత్తంగా ముగ్గురు హీరోయిన్స్ ఉంటారు అని తెలుస్తోంది. ఇక అనుష్క క్యారెక్టర్ గురించి వినగానే వెంటనే ఒప్పుకున్నట్లు సమాచారం. ఇదివరకే ప్రభాస్ తో మూడుసార్లు నటించిన అనుష్క ఇప్పుడు నాలుగోసారి కూడా నటించే అవకాశం ఉన్నట్లు టాక్. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలి అంటే మరి కొన్ని రోజులు ఆగాల్సిందే.

# అలియాపై బాలీవుడ్..హాలీవుడ్ స్పెషల్ కేర్!



బాలీవుడ్ నటి అలియాభట్ గర్భం దాల్చినా షూటింగ్ విషయంలో తగ్గేదేలే అంటూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె కథానాయికగా నటిస్తోన్న సినిమాలు కొన్ని సెట్స్ లో ఉన్నాయి. వాటిని పూర్తిచేసే వరకూ అలియా విరామం లేకుండా పనిచేయడానికి సిద్దమవుతోంది. రణ్ వీర్ సింగ్ సరసన 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ'లో నటిస్తోంది.ఇప్పటికే చాలా భాగం షూటింగ్ సహా పాటల చిత్రీకరణ జరిగింది. అయితే ఓ పాట బ్యాలెన్స్ ఉండిపోయింది. విదేశాల్లో షూట్ చేయాల్సిన పాట కావడంతో యూనిట్ ఆ పాటని చివర్లో షూట్ చేద్దామని వదిలేసింది. ఇప్పుడా సమయం ఆసన్నమైంది. జు లై తొలి వారంలో ఆపాటని అలియా-రణవీర్ పై ఆస్ట్రియాలో షూట్ చేయడానికి యూనిట్ రెడీ అవుతోంది. అందుకోసం టీమ్ ఇప్పటికే ఆస్ట్రియాలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. షూట్ లో భాగంగా సెట్స్ కి అన్ని రకాల సౌకర్యాలతో కూడిన అంబులెన్స్ లు సైతం రెడీగా పెడుతున్నట్లు తెలుస్తోంది. అలియా గర్భవతి కావడంతోనే ఈ రకమైన ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఆ పాట షూటింగ్ పూర్తిగా కాగానే అలియా ఆస్ట్రియా నుంచి నేరుగా లండన్ చేరుకుంటుందని సమాచారం. హాలీవుడ్ సినిమా 'హార్ట్ ఆఫో స్టోన్ 'షూటింగ్ లో భాగంగానే అలియా షెడ్యూల్ అలా ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ట్ ఆఫ్ స్టోన్' షూటింగ్ కూడా ముగింపు దశలోనే ఉంది. అలాయా భట్ గర్భవతి కాకముందే కీలక యాక్షన్ సన్నివేశాలు పూర్తిచేసారు. తదుపరి లండన్ షెడ్యూల్ లో ఇంకొన్ని యాక్షన్ సన్నివేశాలు పూర్తి చేయాల్సి ఉంది.అది పూర్తయితే అలియా పై షూట్ మొత్తం పూర్తవుతుంది. అందుకోసమే అలాయాభట్ నేరుగా లండన్ చేరుకునేలా జర్నీ ప్లాన్ చేసుకుంది. ఆస్ట్రియా నుంచి ఇండియా వచ్చి..ఇక్కడ నుంచి మళ్లీ లండన్ జర్నీ ఇబ్బందులు తగ్గుతాయనే కారణంగా ఇలా ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ సినిమా యూనిట్ కూడా అలియా కోసం ప్రత్యేకంగా ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సెట్ లో అన్ని రకాల ఏర్పాట్లు.. జాగ్రత్తులు తీసుకునే చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం అలియాభట్ ముంబైలోనే ఉంది. వీలైనంత సమయాన్ని కుటుంబం తోనే గడుపుతోంది. బయట తిరగడం బాగా తగ్గింది. పెళ్లికి ముందు..పెళ్లి తర్వాత చోటుచేసునే వ్యత్యాసం ఎలా ఉంటుంది? అన్నది అలియా ని చూస్తే తెలుస్తుంది.

# సలార్ - పుష్ప 2 వచ్చే వేసవికి కష్టమే



కేజీఎఫ్ 2 ప్రభావం సలార్ – పుష్ప 2 లపై బలంగా పని చేస్తోందా? 2023 వేసవికి ఆ రెండు సినిమాలు రావడం కష్టమేనా? అంటే అవుననే విశ్లేషణ సాగుతోంది. ప్రభాస్ నటిస్తున్న సాలార్ .. అల్లు అర్జున్ పుష్ప 2 విడుదలలు ఆలస్యం కానున్నాయని తాజా సన్నివేశం చెబుతోంది.దీనికి కారణం కేజీఎఫ్ 2 ఇంపాక్ట్. రాకింగ్ స్టార్ యష్ నటించిన కేజీఎఫ్ సిరీస్ మాస్ సినిమాను మరో లెవల్లో పునర్నిర్వచించింది. భారీ ఎలివేషన్ సన్నివేశాలు.. పంచ్ డైలాగ్ లు.. యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులపై ఎంతగా ప్రభావం చూపుతాయంటే మాస్ ఎలిమెంట్స్ తో కూడిన సాధారణ లేదా రొటీన్ చిత్రాలతో సినీ ప్రేక్షకులను సంతృప్తి పరచడం దర్శకనిర్మాతలకు తలకు మించిన భారంగా మారింది.మరో రకంగా చెప్పాలంటే తెలిసీ తెలియక సినిమాలను కేజీఎఫ్ సిరీస్ తో పోల్చుకుంటున్నారు. ఇది ఇప్పుడు తాజా పెద్ద బడ్జెట్ సినిమాల స్క్రిప్ట్ లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం పెద్ద సినిమాలు తీస్తున్న మేకర్స్ పై ఇది విపరీతమైన ఒత్తిడి ని పెంచుతోంది. యావరేజ్ కంటెంట్ తో ప్రేక్షకులను మెప్పించడం చాలా కష్టం కాబట్టి పెద్ద సినిమాలు తీసేవారు కూడా ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సి వస్తోంది.నిజానికి ఈ ఒత్తిడి ప్రశాంత్ నీల్ పై ఉన్నందున ప్రభాస్ తో తెరకెక్కిస్తున్న సలార్ అంతకంతకు ఆలస్యమవుతోందని సమాచారం. మూవీ విడుదల ప్రణాళికలపై తీవ్ర ప్రభావం కనిపిస్తోందని గుసగుస వినిపిస్తోంది. నిజానికి ఈ సినిమా వచ్చే వేసవిలో విడుదలవుతుందా లేదా! అనేది చెప్పలేమనే టాక్ స్ప్రెడ్ అవుతోంది. అదేవిధంగా అల్లు అర్జున్ పుష్ప 2 విడుదల వాయిదాకు వెళుతుంది. ఈ చిత్రం 2023 మిడిల్ లో విడుదలయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. స్క్రిప్ట్ దశలోనే కంటెంట్ పరంగా పెద్ద రేంజుకు వెళుతున్నారు. భారీ తనం నిండి సీన్ల కోసం బడ్జెట్లను పెంచుతున్నారని కూడా టాక్ వినిపిస్తోంది. అయితే పాన్ ఇండియా ప్రయత్నం అన్నివేళలా వర్కవుటవుతుందా? అంటే కొన్ని సందేహాలున్నాయి. నేటి రోజుల్లో ప్రేక్షకుల్లో అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. మహమ్మారి అనంతర కాలంలో సినీ ప్రేక్షకులు మునుపటిలా థియేటర్లకు రావడం లేదు. ప్రేక్షకుల ఎంపికలు మారాయి. సినిమా గురించి చాలా మంచి టాక్ వస్తే కానీ థియేటర్లకు రావడం లేదు.. దీని ప్రభావం పాన్ ఇండియా చిత్రాలకు తొలి రోజు టాక్ పై ఆధారపడి ఉంటుందని పరిశ్రమ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.బాలీవుడ్ లో సౌత్ స్టార్స్ ఆదరణ పొందడం ఒక మంచి పరిణామం. సరైన బడ్జెట్ మార్కెటింగ్ తో ఏ ఫిల్మ్ మేకర్ అయినా పాన్-ఇండియా సినిమాని తీయగలడు. కానీ ఒక్కోసారి కంటెంట్ ఆశించిన మార్క్ కు అనుగుణంగా లేకుంటే వ్యాపారంలో నష్టాలు రావొచ్చు అని కూడా విశ్లేషిస్తున్నారు.ఓటీటీ ప్లాట్ ఫామ్ లో సినిమాలను విడుదల చేయడం కూడా దర్శకనిర్మాతలకు సవాలుగా మారిందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఓటీటీ నిర్మాతలకు మరొక ఆదాయ వనరుగా మారినప్పటికీ కొద్దిపాటి ప్రతికూల సమీక్షలు లేదా సగటు కంటెంట్ చిత్రం త్వరగానే డిజిటల్ ప్లాట్ ఫారమ్ లోకి వస్తుందని ప్రేక్షకులు గ్రహించడం వల్ల భారీ నష్టాన్ని చవిచూడవచ్చు అని ఒక ఎగ్జిబిటర్ విశ్లేషించారు. తాజాగా సుదీప్ నటించిన పాన్-ఇండియా చిత్రం విక్రాంత్ రోనా .. రణబీర్ నటించిన శంషేరా చిత్రాలు ఎలాంటి విజయాలు సాధిస్తాయో చూడాల్సి ఉంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com